ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739
# తెలుగోడు
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com

సంపుటి-1 | సంచిక - 61 | ఆదివారం 30 నవంబర్ 2025 | పేజీలు - 8 వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +




మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...

బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715



## మూడు ప్రాంతాల అభివృద్ధికి
# ప్రత్యేక జోన్లు

- రాజధాని రైతుల నుంచి డబ్బులు డిమాండ్
- సిఆర్‌డిఏ అధికారులతీరుపై మండిపడ్డ సిఎం
- కఠిన చర్యలు తీసుకుంటామని గట్టిగా హెచ్చరిక
- మూడు ప్రాంతాల అభివృద్ధికి కూటమి లక్ష్యం
- మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం చంద్రబాబు

**అమరావతి, నవంబర్ 29 :**

రాష్ట్రంలో మూడు ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. 3 ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక జోన్లు ఏర్పాటు చేస్తామన్నారు. రాజధాని రైతులంతా ఒకే గొడుగు కిందకు రావాలని పిలుపునిచ్చారు. వారు జెఎసిగా ఏర్పడి ప్రభుత్వంతో సంప్రదింపులకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈమేరకు సీఎం చంద్రబాబు మీడియాతో ఇష్టాగోష్ఠి సమావేశం నిర్వహించారు. అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతులంతా అమరావతి ప్రాంత అభివృద్ధి అసోసియేషన్ కిందకు రావాలని, జేఏసీగా ఏర్పడితే వారితో సంప్రదిస్తూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు గురించి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు వివరించాం. ఈ 2లో

# జగన్ అప్రమత్తం

- కీలక పదవులపై వైసీపీలో కసరత్తు
- సమన్వయం కోసం కొత్త టీం రూపకల్పన దిశగా అడుగులు
- సజ్జల కొనసాగింపుపై ఎటువంటి నిర్ణయం తీసుకుంటారోనన్న ఆసక్తి
- జగన్ కోటరీలో కొత్త బాధ్యతలు ఎవరెవరికోనని పార్టీ నేతల్లో ఉత్కంఠ...



**అమరావతి, నవంబర్ 29:**

వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ కోటరీలో మార్పులు, చేర్పులు జరగొచ్చని, అందుకోసం జగన్ అప్రమత్తంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్న నేపధ్యంలో కూటమి నేతలు స్థానిక ఎన్నికల దిశగా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. పంచాయితీల విలీనం.. జిల్లాల పునర్విభజన వంటి అంశాల పై నిర్ణయాలు తీసుకుంటున్నారు. పాలనా పరంగానూ నిర్ణయాల వేగం పెంచారు. ఇదే సమయంలో మాజీ సీఎం జగన్ అప్రమత్తం అయ్యారు. పార్టీలో కీలక నియామకాల పైన కసరత్తు చేస్తున్నారు. ముఖ్య నేతల బాధ్యతల్లోనూ మార్పుల దిశగా సంకేతాలు ఇస్తున్నారు. జనవరి నుంచి బస్సు యాత్రకు సిద్ధం అవుతున్నారు. ఇదే సమయంలో సజ్జల బాధ్యతలపై ఆసక్తి నెలకొంది. మాజీ సీఎం జగన్ జనవరి నుంచి పార్టీకి పూర్తి సమయం కేటాయించాలని నిర్ణయించారు. ఇందు కోసం గతంతో నిర్ణయించిన విధంగా కార్యకర్తల (మిగతా 2లో)

## కర్ణాటకలో మళ్లీ
# రాజకీయ సెగ

- కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశంతో సిద్ధుతో డికె భేటీ
- ఇరువురు నేతలు బ్రేక్‌ఫాస్ట్ చర్చలు
- 2028లో గెలుపు కోసం చర్చించామని వెల్లడి



**బెంగుళూరు, నవంబర్ 29:**

కర్ణాటక సీఎం కుర్చీ కోసం సమరం వేళ కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య , ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లు శనివారం బ్రేక్‌ఫాస్ట్ చేసేందుకు ఒక్కచోట కలిశారు. ఇక్కడ ఇద్దరు నేతల మధ్య సయోధ్య కుదిర్చేందుకు కాంగ్రెస్ నానా తంటాలు పడుతోంది. ఎట్టకేలకు కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మధ్య శనివారం ఉదయం బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ జరిగింది. దీనికి సంబంధించి డీకే శివకుమార్ ఎక్స్‌లో పోస్ట్ కూడా చేశారు. ఉదయం బెంగళూరులోని కావేరి నివాసంలో అల్పాహార సమావేశం కోసం ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కలిశానని డీకే చెప్పారు. కర్ణాటక ప్రాధాన్యతలు, ముందుకు సాగాల్సిన మార్గాలపై ఫలప్రదమైన చర్చ జరిగిందని వెల్లడించారు. అయితే, డీకే శివకుమార్ తన ఎక్స్ సందేశంలో తెలుపనప్పటికీ సీఎం సిద్ధరామయ్యతో టీపార్టీ మీటింగ్ ముఖ్యంగా రొటేషనల్ సీఎం ఒప్పందంపై చర్చించుకునేందుకే నన్నది అందరికీ తెలిసిన విషయమే. కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాల మేరకే ఇరువురు నేతలు టీపార్టీ మీటింగ్ పేరిట కలుసుకుని మాట్లాడుకున్నట్టు సమాచారం. (మిగతా 2లో)

## ఏపీ వైపు దూసుకొస్తున్న
# దిత్వా తుపాన్

- మూడురోజుల్లో భారీనుంచి అతి భారీ వర్షాలు
- శ్రీలంక అతలాకుతలం
- వరదలకు ఇప్పటికే 123మంది మృతి



**అమరావతి, నవంబర్ 29 :**

దిత్వా తుఫాను ఆంధ్రప్రదేశ్ వైపునకు దూసుకుని వస్తోంది. దీంతో పలు జిల్లాలకు అలర్ట్ జారీ చేశారు. నైరుతి బంగాళాఖాతం ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో దిత్వా తుఫాను ప్రభావం కొనసాగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. ప్రస్తుతానికి ఇదికారైకాల్‌కి 150 కిలోమీటర్లు, పుదుచ్చేరికి 280 కిలోమీటర్లు, చెన్నైకి 350 కిలోమీటర్ల వేగంతో (మిగతా 2లో)

## ఎంపిక చేసిన ప్లాట్లకు
# వాస్తు సమస్య

- రైతులు కోరితే మరోచోట కేటాయిస్తాం
- రాజధాని భూములపై త్రిసభ్య కమిటీ భేటీలో మంత్రులు
- 286 ప్లాట్లకు వీధి పోటు సమస్యలు
- రైతులకు పెన్షన్, హెల్త్ కార్డు సమస్యలు పరిష్కరిస్తాం..



**అమరావతి, నవంబర్ 29 :**

సీఎం చంద్రబాబు సూచనల మేరకు రాజధాని రైతులపై త్రిసభ్య కమిటీ సమావేశం జరిగిందని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శనివారం రాయపూడి సీఆర్డీఏ కార్యాలయంలో రాజధాని రైతు కమిటీ సభ్యులు, సీఆర్డీఏ అధికారులతో త్రీ మెన్ కమిటీ సభ్యులు భేటీ అయ్యారు. రాజధాని రైతుల సమస్యలపై చర్చించారు. అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. 1286 ప్లాట్లకు వీధి పోటు సమస్యలు ఉన్నాయని.. వాస్తు ప్రకారం కొన్ని ఇబ్బందులు వచ్చాయని తెలిపారు. 156 మంది రైతులకు వాస్తు ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. ఒక వేళ వాస్తు బాగాలేని రైతులు తమకు వేరే (మిగతా 2లో)

## కర్నూలు ప్రమాదంపై సిఎం చంద్రబాబు
# దిగ్భ్రాంతి

- తక్షణ సహాయక చర్యలకు ఆదేశం..
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచన



**అమరావతి, నవంబర్ 29 :**

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కోటేకల్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మరణించిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రమాదంలో (మిగతా 2లో)

## శుక్రమౌఢ్యమి ప్రవేశంతో శుభకార్యాలకు
# సెలవు

ఫిబ్రవరి వరకు ముహూర్తాలు లేవంటున్న పండితులు



**తిరుమల, నవంబర్ 29 :**

గ్రహాల గమన స్థితిని బట్టి ఇప్పుడు శుక్ర మౌఢ్యమి నడుస్తోంది. దీంతో శుభకార్యాలకు తావు లేదు. సాధరణంగా డిసెంబర్‌లో మళ్లీ మంచి ముహూర్తాలు వచ్చేవి కానీ ఈ యేడు అలాంటి అవకాశం లేదు. ఈసారి దాదాపు మూడు నెలల పాటు శుభ ముహూర్తాలు లేవని పండితులు సెలవిస్తున్నారు. ఈనెల 26న మార్గశిర మాసం శుద్ధ షష్ఠి నుంచి ప్రారంభమైన శుక్ర మౌఢ్యమి మాఘ బహుళ అమావాస్య ఫిబ్రవరి 17 వరకూ (మిగతా 2లో)

## కర్నూలు జిల్లాలో ఘోర
# రోడ్డు ప్రమాదం



- రెండు కార్లు ఢీకొని ఐదుగురు మృత్యువాత
- ఇద్దరు చిన్నారులు సహా ఐదుగురు మృతి
- మంత్రాలయం దర్శనం కోసం వస్తుండగా ఘటన
- మృతులు కర్నాటక వాసులుగా గుర్తింపు

**కర్నూలు , నవంబర్ 29 :**

కర్నూలు జిల్లా పరిధిలో శనివారం ఉదయం రెండు రోడ్డు ప్రమాదాలు సంభవించాయి. ఓ ప్రమాదంలో రెండుకార్లు ఢీకొని ఐదుగురు కర్నాటక వాసులు దుర్మరణం చెందారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని కొటేకల్ గ్రామం వద్ద ఈ ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది.. రెండు కార్లు ఢీకొన్న ఈ ఘటనలో ఇద్దరు చిన్నారులు సహా మొత్తం (మిగతా 2లో)

## నిబంధనలకు విరుద్ధంగా వున్న స్లీపర్ బస్సులను
# పక్కన పెట్టండి

రాష్ట్రాలకు జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆదేశం



**న్యూ ఢిల్లీ, నవంబర్ 29 :**

ఇటీవల స్లీపర్ బస్సుల కారణంగా జరిగిన పలు రోడ్డు ప్రమాదాల్లో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ రంగంలోకి దిగింది. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న స్లీపర్ బస్సులను తక్షణం పక్కనపెట్టేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు మార్గదర్శకాలు జారీ చేసింది. ఎన్‌హెచ్‌ఆర్‌సీ మార్గదర్శకాల ప్రకారం.. ఏఐఎస్:052, ఏఐఎస్:119 నిబంధనల మేరకు వాహనాలు ఉండేలా రిజిస్ట్రేషన్, రెన్యూవల్ సమయంలో చర్యలు తీసుకోవాలి. ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలి. బస్-బాడీ బిల్డింగ్ సంస్థలు, వాహనాల ఆపరేటర్లు నిబంధనలను అతిక్రమించకుండా కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ జాతీయ స్థాయిలో ఓ వ్యవస్థను (మిగతా 2లో)

## తదుపరి సిఎస్‌గా
# సాయిప్రసాద్

ఉత్తర్వులు జారీ చేసిన ఏపీ ప్రభుత్వం



**అమరావతి, నవంబర్ 29 :**

ఏపీ నూతన సీఎస్‌గా జి.సాయిప్రసాద్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. 2026 మార్చి ఒకటో తేదీ నుంచి సాయిప్రసాద్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు సాధారణ పరిపాలనా శాఖ పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత సీఎస్ కె. విజయానంద్ పదవీకాలాన్ని మరో మూడు నెలల పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది సర్కార్. ఈ మేరకు జీవో నంబర్ 2230ను విడుదల చేసింది ప్రభుత్వం.

తెలుగోడు

# కర్నాటకలో మళ్లీ రాజకీయ సెగ



(మొదటి పేజి (తరువాయి)

ఇలా ఉండగా, 2023లో కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత, ఎవరు రాష్ట్రానికి సీఎం కావాలన్న ప్రశ్న ఉదయించింది. అయితే, అధిష్టానం సూచన మేరకు ఇరువురు నేతలు రొటేషనల్ ఒప్పందం ప్రకారం ముఖ్యమంత్రిగా వ్యవహరించలన్న ఒప్పందం జరిగింది. దీంతో సిద్దారామయ్య సిఎంగా, శివకుమార్ డిప్యూటీగా నియమితులయ్యారు. ఇప్పుడు, ఆయా కాలం పూర్తయ్యే సమయంలో, ఈ ఒప్పందం మళ్లీ తెరమీదకి వచ్చింది. ప్రజల ఎన్నికల తీర్పు ప్రకారం 2028 వరకు పూర్తి కాలంపాటు సీఎంగా వ్యవహరిస్తానని సీఎం సిద్ధరామయ్య పలు సందర్భాల్లో వ్యాఖ్యనించారు. అయితే, అదే సమయంలో పార్టీ హై కమాండ్ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని చెప్పుకొస్తున్నారు. దీంతో ఈ ఇప్పుడు ఈ అంశం మీద అందరి దృష్టీ పడింది. మరోవైపు, ఢిల్లీలో సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీలతో స్ట్రాటజీ గ్రూప్ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి ఇరువురు నేతలు హాజరయ్యే అవకాశం ఉంది. ఈ సమావేశంలో పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయం కర్నాటక రాజకీయాల్ని కొత్త మలుపు తిప్పవచ్చు. దీంతో వీరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. కెసి వేణుగోపాలు ఆదేశంతో తాము ఇద్దరం భేటీ అయ్యామని డిప్యూటి సిఎం డికె శివకుమార్ చెప్పారు. తాము 2028 ఎన్నికల గురించి చర్చించామని సిఎం సిద్దరమాయ్య అన్నారు. ఈ భేటీ అనంతరం సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ మధ్య గతంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని.. ఇకముందు కూడా ఉండబోవని స్పష్టంచేశారు. కేసీ వేణుగోపాల్ సూచనల మేరకు తాము బ్రేక్‌ఫాస్ట్ భేటీలో పాల్గొన్నామని.. కానీ ఏ విషయం పైనా చర్చించలేదని తెలిపారు. నెల రోజుల ముందు నుంచి అందరిలో ఉన్న గందరగోళానికి తెరదించేందుకే ఈ బ్రేక్‌ఫాస్ట్ భేటీ జరిగిందన్నారు. భాజపా-జేడీఎస్ తమపై అసత్య ప్రచారాలు చేస్తోందని సిద్ధరామయ్య దుయ్యబట్టారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తాను, డీకే ఉమ్మడిగా ఎదుర్కొంటామని అన్నారు. ప్రస్తుతం తమ పార్టీ 2028 ఎన్నికలు, స్థానిక ఎన్నికల పైనే ప్రధానంగా దృష్టిసారించినట్లు తెలిపారు. 2028లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు. కర్ణాటక ప్రజల మద్దతుతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. వారికిచ్చిన వాగ్దానం ప్రకారం తాను సిద్ధరామయ్యతో కలిసి పని చేస్తానని డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పేర్కొన్నారు. తాము పార్టీకి విశ్వాసపాత్రులైన సైనికుల్లా పని చేస్తున్నామని.. హైకమాండ్ ఏం చెప్పినా.. దానిని అందరం అనుసరిస్తామని స్పష్టంచేశారు. ప్రస్తుతం పార్టీ పలు సమస్యలు ఎదుర్కొం టోందని.. 2028లో రానున్న కర్ణాటక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు వెళు ్తన్నామన్నారు. నాయకత్వం విషయంలోనూ హైకమాండ్ నిర్ణయమే ్ర÷నైల్ అని పేర్కొన్నారు. సీఎం సిద్ధరామయ్యతో జరిగిన భేటీలో రాబోయే అసెంబ్లీ సమావేశం సహా పలు విషయాలపై చర్చలు జరిపినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి మార్పు గురించి ఊహాగానాలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. రెండున్నరేళ్ల తర్వాత ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు సీఎం బాధ్యతలు అప్పగించేలా అప్పట్లో ఓ ఒప్పందం కుదిరిందని ప్రచారం జరుగుతోంది. పార్టీ దీనిని పదే పదే ఖండిస్తున్నా.. ఈ అంశం రాజకీయ చర్చకు కేంద్రంగా మారింది. ఈ నేపథ్యంలోనే పార్టీ హైకమాండ్ సూచనల మేరకు సిద్ధూ, డీకే నేడు ఒక్కచోట సమావేశమయ్యారు.

# అభివృద్ధికి ప్రత్యేక జోన్లు

(మొదటి పేజి (తరువాయి)

అంశంపై కేంద్రం చర్చించి నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. రాష్ట్ర పరిధిలో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తాం అని చంద్రబాబు చెప్పారు.. రాజధాని రైతుల నుంచి ఎవరైనా సిబ్బంది డబ్బులడిగితే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. భూ త్యాగాలు చేసిన రైతుల సమస్యలు పరిష్కరించాలి. ఈ విషయంలో తొలుత కొంత గ్యాప్ ఉంది. నాతో సమావేశమైన అనంతరం రైతులకు అన్నింటిపైనా స్పష్టత వచ్చింది. రాజధాని రైతులు కూడా ఆనందంగా ఉన్నారు. రెండో దశ భూ సమీకరణ ఉపయోగాలను వారికి వివరించానని అన్నారు. అమరావతి ఓ మున్సిపాలిటీగా మిగిలిపోకూడదు. ఇది మహానగరంగా మారితే వచ్చే ఫలితాలను రైతులు అర్థం చేసుకున్నారు. త్రిసభ్య కమిటీ నిరంతరం రైతులతో సంప్రదింపులు జరుపుతోంది. రాజధాని అభివృద్ధి ఇక అన్‌స్టాపబుల్. రాజధాని పరిసర ప్రాంతాల్లో లేఅవుట్ల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తాం అన్నారు. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసే దిశగా కృషి చేస్తున్నాం. రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టాం. త్వరలోనే కార్యాచరణ రూపొందిస్తాం అని సీఎం చంద్రబాబు తెలిపారు. రైతులకు సంబంధించిన ప్రతి పనికి సిఆర్‌డిఎ అధికారులు డబ్బులు డిమాండ్ చేయడంపై విచారణ చేయిస్తాం అన్నారు. పనుల కోసం ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లే రాజధాని రైతుల నుంచి సిబ్బంది డబ్బులు తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భూమిని త్యాగం చేసిన రైతుల సమస్యలు పరిష్కరించకుండా డబ్బులు డిమాండ్ చేస్తారా అని మండిపడ్డారు. రాష్ట్రంలో మూడు ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నాం.. ఇందుకు అనుగుణంగా 3 ప్రాంతీయ జోన్లు ఏర్పాటు చేస్తామన్నారు. అభివృద్ధి ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాకుండా అన్ని ప్రాంతాలు సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. వచ్చే ఏడాది నాటికి అమరావతి నిర్మాణం ఒక కొలిక్కి వస్తుంది.. రాజధాని ప్రాంతంలో కాకుండా మిగిలిన ప్రాంతాల్లో లేఔట్స్ కి త్వరలోనే అనుమతి ఇస్తాం.. క్యాపిటల్ గెయిన్సు కు సంబంధించి కేంద్రం నుంచి అనుమతులు రావాల్సి ఉందన్నారు. రాజధాని రైతులు కోరిన క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు కేంద్ర ఆర్థిక మంత్రికి వివరించాం.. కేంద్రం చర్చించి నిర్ణయం తీసుకుంటుంది.. రాష్ట్ర పరిధిలో ఉన్న సమస్యలన్నీ దశల వారీగా పరిష్కరిస్తాం.. రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టాం.. త్వరలోనే ఆ దిశగా కార్యాచరణ రూపొందిస్తామని సూచించారు.

# సైనికుల కుటుంబాలకు సాయం

## సాయుధ దళాల పతాక దినోత్సవం పోస్టర్లు ఆవిష్కరణ




పుట్టపర్తి, నవంబర్ 29 :

దేశ రక్షణ కోసం ప్రాణ త్యాగం చేసిన సైనికుల కుటుంబాల సహాయార్థం సాయుధ దళాల పతాక దినోత్సవం నిధికి విరివిగా విరాళాలు ఇవ్వండి అని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని తన ఛాంబర్ నందు జిల్లా సైనిక సంక్షేమ శాఖకు సంబంధించి డిసెంబర్ 7, 2025 సాయుధ దళాల ఫ్లాగ్ డే సంక్షేమ నిధికి సంబంధించిన కార్ ఫ్లాగ్ లను, స్టిక్కర్లను జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మన సాయుధ దళాలు దేశ సరిహద్దులలో 24 గంటలు పహారా కాస్తు దేశ రక్షణలో సేవ చేస్తున్నారని, సైనికులు, మాజీ సైనికులు యుద్ధ సమయంలోనూ, విపత్తు సమయంలోనూ, శాంతి సమయంలోను దేశానికి అండగా ఉంటున్నారని వారికి మనం అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, సైనికుల సేవలకు గుర్తింపుగా పౌర సమాజం ఇచ్చే గౌరవం చిహ్నంగా ఈ ఫ్లాగ్ డే నిర్వహించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి పి. తిమ్మప్ప కలెక్టర్ కి వివరిస్తూ కార్ ఫ్లాగ్ లు 5000 స్టిక్కర్లు, 3500 అందుబాటులో ఉంచామన్నారు. కార్ ఫ్లాగ్ ఒకటికి ఐదు రూపాయలుగా, స్టిక్కర్ ఒక్కొక్కటి రెండు రూపాయలు గా నిర్ణయించామని తెలిపారు. అందరూ విరివిగా కొనుగోలు చేసి సహకరించాలని, సాయుధ దళాల పతాక దినోత్సవంనకు విరివిగా స్వచ్ఛందంగా విరాళాలను కింద తెలిపిన అకౌంటుకు జమ చేయగలరని కోరారు. గత సంవత్సరం ఆరు లక్షల 68 వేల రూపాయలు విరాళాలు సేకరించామన్నారు. ఈ ఏడాది కూడా అమర సైనిక కుటుంబాల కోసం ప్రజలు తమవంతుగా సాయం చేయాలని కోరారు. దేశ రక్షణ అంటే మన రక్షణ అనే విషయాన్ని గుర్తుంచుకుని మనకోసం ప్రాణాలర్పిస్తున్న సైనికుల కోసం సాయం చేద్దామని పిలుపునిచ్చారు. జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి, అనంతపురము, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పద్దు నెంబర్..62076956433 ఐఎఫ్ ఎస్ ఈ కోడర్.. ఎస్బీఐఎన్ 0021438ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి సిహెచ్. పురుషోత్తం, సైనిక సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్ అప్రమత్తం

(మొదటి పేజి (తరువాయి)

సమావేశాలకు షెడ్యూల్ సిద్ధం అవుతోంది. ఇక, బస్సు యాత్ర ద్వారా ప్రతీ పార్లమెంట్ పరిధిలో కార్యకర్తలతో సమావేశం కావాలని జగన్ తాజాగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో పార్టీలోని ముఖ్య నేతల బాధ్యతల్లోనూ మార్పులు చేస్తున్నట్లు సమాచారం. పార్టీలో కీలకంగా ఉన్న సజ్జల, వైవీ, కొడాలి నాని, పేర్ని నాని, బొత్సా, కన్నబాబు వంటి నేతల బాధ్యతల పైన జగన్ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. సాయిరెడ్డి పార్టీ వీడిన తరువాత జగన్ పక్కన ఈ నేతలు కీలకంగా మారారు. కొందరు సీనియర్లు పార్టీ వీడారు. ఇక.. ఇప్పుడు రీజనల్ నాయకత్వం పైన జగన్ కొత్త వ్యూహాలు అమలు చేస్తున్నారు. అదే విధంగా పార్టీ అధికార ప్రతినిధులు.. సమన్వయం కోసం కొత్త టీం కు రూప కల్పన చేస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ నేతలు బొత్సా, కన్నబాబు, శైలజానాథ్, సతీష్ రెడ్డి, మేకపాటి విక్రమ్, అనంత వెంకట రామి రెడ్డి, కల్యాణి, మార్గాని భరత్ వంటి వారికి కీలక బాధ్యతలు దక్కే అవకాశం కనిపిస్తోంది. అయితే, పార్టీ 2024 ఎన్నికల్లో ఓటమి తరువాత సజ్జల పైన కొందరు పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేసారు. జగన్ - పార్టీ మధ్య సమన్వయంలో విఫలమయ్యారనే చర్చలు జరిగాయి. ఒక దశలో సజ్జల పార్టీ ప్రత్యక్ష వ్యవహారాల నుంచి తప్పుకుంటారని ప్రచారం సాగింది. అయితే, వైవీ సుబ్బారెడ్డి సహా పలువురు నేతలు కేసులు ఎదుర్కొంటున్నారు. దీంతో.. సజ్జల విషయంలో ఎలాంటి నిర్ణయం ఇప్పటి వరకు జరగలేదు. కాగా.. కొంత కాలంగా తిరిగి సజ్జల పార్టీలో క్రియాశీలకంగా మారారు. కీలక అంశాల పైన స్పందిస్తున్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి పైన కూడా అనేక కేసులు నమోదయ్యాయి. అయితే వాటిలో ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. సాయిరెడ్డి సైతం పరోక్షంగా జగన్ కోటరీ అంటూ సజ్జల పైనే విమర్శలు చేసినట్లు చర్చ ఉంది. కాగా.. ఇప్పుడు సజ్జల కీలకంగా తిరిగి వ్యవహరిస్తున్న తీరుతో జగన్ నిర్ణయం మారిందా, లేక త్వరలో జరిగే నేతల బాధ్యతల మార్పుల్లో సజ్జల పైనా నిర్ణయం ఉంటుందా అనేది పార్టీలో ఆసక్తి కరంగా మారుతోంది.

# ఏపీ వైపు దూసుకొస్తున్న దిత్వా



(మొదటి పేజి (తరువాయి)

తుఫాను కదులుతుందని వివరించారు. ఉత్తర వాయవ్య దిశగా కదులుతున్న తుఫాను చెన్నైకి అతి సమీపానికి వస్తుందని వివరించారు. ఈరోజు రాత్రికి తుపాను 60కిలోమిటర్ల వరకు ప్రయాణిస్తుందని చెప్పుకొచ్చారు. తీరానికి సమాంతరంగా ప్రయాణిస్తూ ఆయా ప్రాంతాలపై ప్రభావం చూపుతుందని అన్నారు. మూడు రోజుల్లో ఏపీలో కొన్నిచోట్ల భారీ, మరికొన్ని చోట్ల అతి భారీ, ఇంకొన్ని చోట్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. రెండు రోజుల వరకు తుఫాను తీరం దాటే పరిస్థితి లేదని అన్నారు. తీరం దాటకుండానే తుఫాను క్రమంగా బలహీనపడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. ఆదివారం తెల్లవారుజామునకు తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణకోస్తాంధ్ర తీరాలకు చేరుకునే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. తుఫాను ప్రభావంతో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. తుఫాను ప్రభావం దృష్ట్యా మత్స్యకారులు వేటకు వెళ్లరాదని సూచించారు. ఇప్పటికే వేటకు వెళ్లిన మత్స్యకారులు తిరిగి రావాలని కోరారు. మూడు రోజులపాటు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లొద్దని సూచించారు.

---

శ్రీలంకను అతలాకుతలం చేసిన దిత్వా
వరదలకు ఇప్పటికే 123మంది మృతి
మరికొందరి ఆచూకీ గల్లంతు
దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటన...

దిత్వా తుఫాను కారణంగా శ్రీలంక చిగురుటాకులా వణికింది. ఈ ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో ఇప్పటి వరకు 123 మంది మరణించగా.. అనేక మంది గల్లంతయ్యారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలో శ్రీలంక ప్రభుత్వం దేశంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. వరదల వల్ల ఏర్పడిన విధ్వంసం కారణంగా తలెత్తిన అత్యవసర పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే దేశమమంతటా అత్యవసర పరిస్థితిని ప్రకటిస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. శనివారం శ్రీలంకను దాటిన దిత్వా తుఫాను 123 మందికి పైగా ప్రాణాలను బలిగొందని, విధ్వంసం, మౌలిక సదుపాయాలకు నష్టం వాటిల్లిందని ఆ దేశ అధికారులు తెలిపారు. 'దిత్వా శ్రీలంక నుండి భారత తీరం వైపు వెళ్లింది. ఈ క్రమంలో భారీ వర్షం, అధిక వేగంతో కూడిన గాలులు వీశాయి. ఈ తుఫాన్ కారణంగా ఇప్పటికే అనేక ప్రాంతాలు తీవ్రంగా నష్టపోయాయి. ఎంతో మంది జీవనంఅస్తవ్యస్తంగా మారింది' అని వాతావరణ శాఖ డైరెక్టర్ జనరల్ అతుల కరుణనాయకే మీడియాతో తెలిపారు. ఇదే సమయంలో విపత్తు నిర్వహణ కేంద్రం శనివారం ఓ ప్రకటనలో పలు విషయాలను వెల్లడించింది. వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా అనేక ఇళ్లు ధ్వంసమయ్యాయనియని తెలిపింది. 43వేల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని డీఎంసీ జనరల్ డైరెక్టర్ సంపత్ తెలిపారు. పోలీసులు, అధికారులు, రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలు కొనసాగుతున్నా యన్నారు. లోతట్టు ప్రాంతాల్లో పరిస్థితి మరీ దయనీయంగా ఉందన్నారు. వందలమందిని తాత్కాలిక పునరావాసాలకు తరలించామని డీఎంసీ జనరల్ డైరెక్టర్ వెల్లడించారు.

# డ్రగ్స్ రహిత జిల్లా మన లక్ష్యం

## డ్రగ్స్ నుంచి యువతను కాపాడుకుందాం...
## జిల్లా కలెక్టర్ శ్రాంప్రసాద్.. ఎస్పీ ఎస్. సతీష్‌కుమార్

పుట్టపర్తి, నవంబర్ 29 :

డ్రగ్స్ రహిత జిల్లా మన లక్ష్యమని, యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడుకుందామని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎస్పీ సతీష్‌కుమార్ లు పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో... ఈగిల్, ఎన్కార్డ్ మీటింగ్ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మావేశంలో జిల్లాలో గంజాయి, మత్తుపదార్థాల నివారణకు తీసుకోవాల్సిన పటిష్టమైన చర్యలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లాల్లో చేపట్టిన చర్యలను పిపిటి ద్వారా ఎస్పీ సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో స్థాయిలో మాదకద్రవ్యాలను నియంత్రించడానికి అనేక కార్యక్రమాల ద్వారా ప్రజలలో అవగాహన కలిగిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ కొరకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఏ వ్యక్తి అయినా చెడు అలవాట్లు, మాదకద్రవ్యాలకు బానిసైతే తన ఎదుగుదలకు తానే అడ్డుకట్టు వేసుకోవడంతో పాటు ఆర్థికంగా, మానసికంగా, కుటుంబ బంధాలకు దూరమయ్యే అవకాశం ఉంటుందన్నారు. అటువంటి పరిస్థితి తలెత్తకుండా ఉండేందుకు విద్యార్థి దశ నుండే అవగాహన కల్పించడానికి ప్రతి పాఠశాలలో ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. భారతదేశ అభివృద్ధిలో యువత పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలన్నారు. ముఖ్యంగా చిన్న చిన్న పిల్లలు టైర్ పంక్చర్ పేస్ట్, కాఫ్ సిరప్ ద్వారా మత్తుకు చేరువవుతున్నారన్నారు. అదే విధంగా యువత ఫోన్స్, ట్యాబ్స్ కు అలవాటు పడి చెడు అలవాట్లుకు బానిసవుతున్నారన్నారు. పెద్దలు చెప్పిన మాటలు విని సమాజానికి ఉపయోపడే పనులు చేసేలా చూడాలన్నారు. అంతేకాకుండా పాఠశాలలు, కళాశాలలో ఉపాధ్యాయులు డ్రగ్స్ వ్యతిరేకంగా సూచనలు, వీడియోలు ప్రదర్శించాలన్నారు. అదే విధంగా నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల్లో యువత పెద్ద ఎత్తున



పాల్గొనాలన్నారు.

జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ మాట్లాడుతూ... 2025 లో 12 కేసులలో 32 కేజీల గంజాయి సీజ్ 52 మందిని అరెస్ట్ చేశామని, 7 వాహనాలు కూడా సీజ్ చేయడం జరిగిందన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటుపడిన యువత వివిధ రకాల నేరాలకు పాల్పడే అవకాశం ఉంటుందన్నారు. గతంలో కూడా మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా "డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదాన్ని కూడా పెద్ద ఎత్తున ప్రచారం చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా జిల్లాలో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీరి సహకారంతో 39 కేజీల గంజాయి సీజ్ చేయడంతో పాటు 53 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. డ్రగ్స్ ఎవరైనా తీసుకుంటున్నారని తెలిస్తే 1972 టోల్ ఫ్రీ నెంబరు ఫోన్ చేయాలన్నారు. మాదక ద్రవ్యాల వ్యసనపరులకు ప్రభుత్వ ఆసుపత్రిలో రీహాబిలిటేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన చట్టాలు చాలా కఠినతరంగా ఉంటాయని, డ్రగ్స్ బారిన పడకుండా చైతన్యం కలిగి ఉండాలని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు ఇందిరా, లక్ష్మీకాంతరెడ్డి, డీఈవో కిష్టప్ప, డి ఐ ఓ సయ్యద్ ఓలా, డిఆర్డిఏ పిడి నర్సయ్య, వైద్యశాఖ వీర కుమార్ రెడ్డి, డిపిఓ సమత, జిఎస్డబ్ల్యూఎస్ అధికారి సుధాకర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజి (తరువాయి)

ఐదుగురు మృత్యువాత పడ్డారు. మరో నలుగురు గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆదోనికి తరలించారు. కర్ణాటక నుంచి శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం దర్శనం కోసం మంత్రాలయం వెళ్తుండగా.. కోటేకల్ గ్రామ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. వీరిని కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా చిక్కహోసల్లి గ్రామానికి చెందిన.. వెంకటేశప్ప(60), ఆయన కూతురు మీనాక్షి(32), అల్లుడు సతీశ్(36), మనవళ్లు రుత్విక్, బన్నీగౌడ్‌లుగా తేల్చారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. బెంగళూరు నుంచి మంత్రాలయం వెళ్తున్న కర్ణాటక బస్సు పత్తికొండ పరిధిలోని తుగ్గలి, రాతన గ్రామాల మధ్య బోల్తాపడింది. ఆ సమయంలో బస్సులో 29 మంది ప్రయాణికులు ఉన్నట్టు సమాచారం. వారిలో ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి.

# ప్లాట్లకు వాస్తు సమస్య

(మొదటి పేజి (తరువాయి)

చోట కావాలని చెప్తే కేటాయిస్తారని అన్నారు. రైతులకు పెన్షన్, హెల్త్ కార్డు సమస్యలు ఉన్నాయని.. ఒక నెలలోనే పరిష్కారం అవుతాయని వెల్లడించారు. లంక భూములు, అసైన్డ్ భూముల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టామన్నారు. అసైన్డ్ ల్యాండ్‌ను మిగిలిన భూములతో సెపరేట్ చేసి క్యాబినెట్‌లో చర్చిస్తామని అన్నారు. ప్రతి రెండు వారాలకు అందరి రైతుల సమస్యలు వింటామని కేంద్రమంత్రి పెమ్మసాని తెలిపారు. అమరావతి రాజధాని రైతుల సమస్యలను త్రి సభ్య కమిటీ ఎప్పటికప్పుడు తెలుసుకుంటోందని మంత్రి నారాయణ అన్నారు. గ్రామ కంఠాల్లో ఇచ్చిన భూములు, జరీబు, నాన్ జరీబు అన్ని భూములపై దృష్టి పెడతామని చెప్పారు. వచ్చే క్యాబినెట్‌లో అసైన్డ్ భూములు, లంక భూములపై చర్చించనున్నట్లు తెలిపారు. అమరావతి రాజధాని గ్రామాల్లో హెచ్‌డీ లైన్స్, ఇతర మౌలిక వసతులపై దృష్టి పెట్టామన్నారు. గ్రామకంఠాల్లో ఎవరికైతే ఎ÷-లాట్లు ఇచ్చారో వాటిపై ఉన్న అనుమానాలు నేపథ్యంలో అన్ని వెర్గి÷ చేయమని అధికారులకు చెప్పినట్లు తెలిపారు. లంక భూములు విషయంలో ప్రస్తుతానికి ఇబ్బంది లేదన్నారు. ఆర్ అండ్ బి రోడ్‌లకు సంబంధించి పరిహారం తక్షణం వచ్చేలా సీఆర్డీఏ చూస్తుందన్నారు. ఆర్ అండ్ బి ఇవ్వాల్సిన పరిహారాన్ని సీఆర్డీఏ ముందుగా చెల్లిస్తుందన్నారు. 9 గంటలకు అని సమయం ఇచ్చామనని.. అయితే కొందరు రైతుల అలస్యంగా వచ్చారని తెలిపారు. వచ్చే సమావేశం నాటికి అందరినీ పిలుస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# శుభకార్యాలకు సెలవు

(మొదటి పేజి (తరువాయి)

కొనసాగనుంది. దీంతో సుమారు 84 రోజుల పాటు శుభకార్యాలకు ముహూర్తాలు లేవు. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం.. ఒక గ్రహం సూర్యుడి కిరణాలలో కనుమరుగై పోవడాన్ని మౌఢ్యమి అంటారు. దీనినే వాడుక భాషలో మూఢమి అంటే చీకటి అంటారు. శుభకార్యాలకు గురుడు ఎంత ప్రధాన కారకుడో శుక్రుడూ అంతే ప్రభావం కలవాడు. గ్రహశక్తులు బలహీనమవడంతో శుక్ర గ్రహం సూచించే ఫలితాలు అంతగా అనుకూలంగా ఉండవు. శుక్రుడు బలహీనం అయితే సంబంధాలు, వివాహ జీవితం, ఆర్థిక స్థిరత్వంలో ప్రతికూలతలు ఏర్పడతాయని జ్యోతిషులు చెబుతున్నారు. అందుకే శుక్ర మౌఢ్యం ఉన్న కాలంలో శుభకార్యాలు జరిపించడం శుభసూచకం కాదని సూచిస్తున్నారు. మార్గశిర, మాఘ, ఫాల్గుణ మాసాల్లో శుభకార్యాలు అధికంగా జరుగుతాయి. అయితే.. ఈసారి మార్గశిరంలో ఒకటి, రెండు ముహూర్తాలే ఉండగా.. పుష్యం శూన్య మాసం అవుతుంది. ఇక మాఘంలోనూ ఒక్క మూహుర్తం లేకపోవడం గమనార్హం. గృహ ప్రవేశాలకు అనుకూలమైన రథ సప్తమి, సరస్వతి జన్మదినమైన వసంత పంచమి మహామాఘ్‌గా కీర్తించబడే మాఘ పౌర్ణమి వంటి తిథులూ ఈసారి మూఢంలోనే కలిసిపోయాయి. ఈ నెల 26 నుంచి 2026 ఫిబ్రవరి 17 వరకు దాదాపు మూడు నెలల పాటు శుభకార్యాలకు మంచిరోజులు లేవని తిరుమల పండితులు చెబుతున్నారు. శుక్రమౌఢ్యం వల్ల ఒక్క శుభముహూర్తం కూడా లేదని అన్నారు. శుభకార్యాలతో పాటు గృహ ప్రవేశాలు, విగ్రహ ప్రతిష్ఠాపనలూ వంటివీ నిర్వహించడానికి అవకాశం లేదని సూచించారు. దీంతో దీనికి సంబంధించిన వ్యాపారాలపైనా ప్రభావం పడనుంది.

# బస్సులను పక్కన పెట్టండి

(మొదటి పేజి (తరువాయి)

ఏర్పాటు చేయాలి. వాహనాల భద్రతకు సంబంధించి సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్టు (సీఐఆర్‌టీ) మార్గదర్శకాలను రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు అమలు చేయాలి. ఎమర్జెన్సీ సమయాల్లో అడ్డంకిగా మారే అవకాశం ఉన్న బస్సులోపలి ఏర్పాట్లను తొలగించాలి. అవసరమైన మేరకు బస్సులను రికాల్ చేసి మార్పులు చేసేలా మార్గదర్శకాలు జారీ చేయాలి. మోటార్ వాహన చట్టం, ఏఐఎస్ ప్రమాణాల ఉల్లంఘనలకు బస్సు తయారీదారులతో పాటు అధికారులు కూడా బాధ్యులు అయ్యేలా చర్యలు తీసుకోవాలి. రోడ్డు ప్రమాద ఘటనల్లో బాధితులకు సహాయం, పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలి. ఇటీవల రాజస్థాన్‌లో జరిగిన బస్సు ప్రమాదంలో 20 మంది మరణించారు. ఈ నేపథ్యంలో ఎన్‌హెచ్‌ఆర్‌సీ వద్ద ఫిర్యాదు దాఖలైంది. నిబంధనల అతిక్రమణ కారణంగా అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. ఇది జీవించే హక్కు ఉల్లంఘనేనని తెలిపారు. దీంతో.. ప్రమాదానికి గల కారణాలపై అధ్యయనం నిర్వహించాలని సీఐఆర్‌టీని ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఆదేశించింది.

# సిఎం దిగ్భ్రాంతి వ్యక్తం

(మొదటి పేజి (తరువాయి)

తీవ్రంగా గాయపడ్డ మరో ముగ్గురికి అత్యవసర వైద్య సహాయం అందించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇక.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ, రేంజ్ ఐజీలు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్నారు. మృతి చెందిన ఐదుగురు కర్ణాటకలోని కోలార్ జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నట్టు సీఎం చంద్రబాబుకు అధికారులు తెలిపారు. కర్నూలు జిల్లా రోడ్డు ప్రమాదంపై మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆరా తీశారు. కోటేకల్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ఐదుగురు చనిపోవడం.. మృతుల్లో చిన్నారులు ఉండటంపై విచారం వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రమాదంలో మృతి చెందిన వారికి సంతాపం తెలుపుతూ.. వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. ప్రయాణికులు ప్రయాణ సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రయాణికుల భద్రతా ప్రమాణాలపై కఠిన చర్యలు తీసుకునేలా అధికారులకు మరోసారి మంత్రి ఆదేశాలు జారీ చేశారు. రోడ్లపై ప్రయాణికుల నిర్లక్ష్యానికి తావు లేకుండా పర్యవేక్షణ పెంచాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచనలు చేశారు. కర్నూలు రోడ్డు ప్రమాద ఘటనపై మంత్రులు టీజీ భరత్, నిమ్మల రామానాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంపై అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రులు ఆదేశించారు. ఈ ఘటన జరగడం ఎంతో బాధాకరమని.. మృతుల కుటుంబాలకు మంత్రులు టీజీ భరత్, నిమ్మల రామానాయుడు సంతాపం తెలిపారు.



వై.వెంకట్రామిరెడ్డి జన్మదినోత్సవం కేకు కట్ చేస్తున్న దృశ్యం

# వై.వెంకట్రామిరెడ్డి రాజకీయంగా ఉన్నత పదవులు అధిరోహించాలి

### ఘనంగా మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి జన్మదిన వేడుకలు

**పామిడి, నవంబర్ 29:**
గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి రాజకీయంగా ఉన్నత పదవులను అధిరోహించాలని వైసీపీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ, గుత్తి మార్కెటు యార్డు మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి ఆకాంక్షించారు. మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం సాయంత్రం వైసీపీ శ్రేణులు, అభిమానుల మధ్య పెమ్మక చెన్నకేశవరెడ్డి కేకును కట్ చేశారు. ఈసందర్బంగా పెమ్మక చెన్నకేశవరెడ్డి మట్లాడుతూ రాజకీయాల్లో అపార అనుభవం గడించిన మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి రాజకీయ ఉద్దండుడుగా గుర్తింపుని పొందారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఆంద్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రజాభ్యున్నతికి పాటుపడ్డ ఘనత జగన్మోహనరెడ్డికే దక్కుతుందని ఈక్రమంలో గుంతకల్లు ఎమ్మెల్యేగా వై.వెంకట్రామిరెడ్డి నియొజకవర్గ అభివృద్ధి, పార్టీ నిర్మాణానికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. భవిష్యత్తు వైసీపీదేనని రాబోవు ఎన్నికల్లో పార్టీ విజయాన్ని సాదించి జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా వై.వెంకట్రామిరెడ్డి గుంతకల్లు ఎమ్మెల్యేగా అవుతారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యకర్తలకు ఎలాంటి సమస్యలెదురైనా తక్షణం స్పందిస్తూ వారికి అండగా నిలుస్తున్న మాజీ ఎమ్మెల్యేగా వై.వెంకట్రామిరెడ్డి భవిష్యత్తులో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఆయనకు దేవుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని మనస్ఫూర్తిగా వేసుకుంటున్నట్లు పెమ్మక చేన్నకేశవరెడ్డి వెల్లడించారు. ఈకార్యక్రమంలో వైసీపీ పట్టణ కన్వీనర్ నాగూర్ ఈశ్వర్ రెడ్డి, నాయకులు పార్వతీశ్వరరెడ్డి, సల్లావుద్దీన్, పి.కొండాపురం ఖాసీం, నరసింహ, తుల్లాబాయ్, అనుంపల్లి సూరి, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# జేసీ ప్రభాకర్ రెడ్డిని కలిసిన సౌభాగ్య సింధూ ట్రస్ట్ వ్యవస్థాపక సభ్యులు రవీంద్ర

**తాడిపత్రి, నవంబర్ 29:**
భుజానికి శస్త్రచికిత్స చేసుకున్న అనంతరం హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకుంటున్న తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డిని శనివారం సౌభాగ్య సింధూ ట్రస్ట్ వ్యవస్థాపక సభ్యులు పి.వి రవీంద్ర, రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా జేసీ ప్రభాకర్ రెడ్డి ఆరోగ్య విషయము తెలుసుకొన్నారు. ఈరోజు జేసీ ప్రభాకర్ రెడ్డి పెళ్లి రోజు కావడంతో శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి మాట్లాడుతూ గతంలో తనకు రెండు సార్లు (1997, 2013) జరిగిన ప్రమాదంలో కాలు ఫ్యాక్షర్ అయినప్పుడు, ఒకసారి బెంగళూరు సెయింట్ జాన్ హాస్పిటల్ కు వచ్చి జేసీ ప్రభాకర్ రెడ్డి పరామర్శించారని, మరోసారి హైదరాబాద్ కామినేని హాస్పిటల్‌లో యాక్సిడెంట్ తో చేరినప్పుడు ప్రముఖ డాక్టర్ నీలం వెంకట రమణా రెడ్డితో జేసీ ప్రభాకర్ రెడ్డి పలుమార్లు మాట్లాడి మూడు చోట్ల ఫ్యాక్షర్ అయి తన కాలు తీసేయాలనే పరిస్థితి వచ్చినప్పుడు జాగ్రత్తగా ఆపరేషన్ చేయమని ఆ రోజు డాక్టర్‌కి చెప్పారన్నారు. ఆ విషయాన్ని జేసీ ప్రభాకర్ రెడ్డి గుర్తుచేస్తూ తమతో చెప్పడంతో చాలా ఆనందించామని తెలిపారు. దాదాపు గంటసేపు ఎంతో ఓపికతో తాడిపత్రి అభివృద్ధి గురించి మాతో మాట్లాడారన్నారు. జేసీ ప్రభాకర్ రెడ్డి హైదరాబాద్ లో ఉన్నప్పటికీ, ఆయన మనసంతా తాడిపత్రిలోనే ఉందన్నారు.



జేసీ ప్రభాకర్ రెడ్డిని కలిసిన సౌభాగ్య సింధూ ట్రస్ట్ వ్యవస్థాపక సభ్యులు రవీంద్ర

# మాజీ ఎమ్మెల్యే వెంకట్రాంరెడ్డి జన్మదిన వేడుకలు

**గుత్తి, నవంబర్ 29:**
గుత్తిలో మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి జన్మదిన వేడుకలను శనివారం వైఎస్ఆర్సిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా ఆవరణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూరు బీ పట్టణ కమిటీ అధ్యక్షులు కప్పల బండ మధుసూదన్ రెడ్డి మండల కమిటీ అధ్యక్షులు గంగరాజు సీనియర్ నాయకులు హుస్సేన్ పీరా రంగారెడ్డి ప్రవీణ్ కుమార్ యాదవ్ ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి మున్సిపల్ వైస్ చైర్మన్ బిందె వరలక్ష్మి తో పాటు పార్టీ నాయకులు కౌన్సిలర్లు వరదరాజులు నజీర్ షఫీ రంగస్వామి వాటి వివిధ గ్రామాలకు చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రాంరెడ్డి జన్మదినం సందర్భంగా మిఠాయిలు పంచుకుంటున్న వైఎస్ఆర్సిపి నాయకులు



మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రాంరెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న వైఎస్ఆర్సిపి నాయకులు

# శింగనమల క్రాస్‌లో అన్నదాన కార్యక్రమం

**అనంతపురం రూరల్, నవంబర్ 29:**
శింగనమల క్రాస్‌లో శ్రీ ఋషి శృంగ మహాముని శ్రీ రంగరాయల జ్ఞాపకార్థం రామ్ చరణ్ యాదవ్ అన్నదాన కార్యక్రమం నిర్వహిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22వ శనివారం అన్నదానం పూర్తి చేసుకున్న సందర్భంగా స్వామివారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నారు. స్వామి వారి అన్నదానానికి మదనపల్లి ఆదిరెడ్డి క్రాసింగ్ కిరాణా అంగడి బెల్లం ఇచ్చినందుకు ఘనంగా సన్మానించి స్వామివారి చిత్రపటాన్ని అందజేశామన్నారు. వారి కుటుంబ సభ్యులందరికీ స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జయరాముడు, యాదవ్, గురుస్వామి గుంటక జలాల్పురం లక్ష్మీనారాయణ, రోటరీ పురం రైస్ మిల్ బయన్న యాదవ్, మంగళ ఆదినారాయణ, నాగలింగ రెడ్డి రాముడు, ,రుషింగు, నల్లప్ప,వడ్డే పెద్దన్న, సింగనమల శివపురం , బండమీదపల్లి చక్కరాయిపేట, పెద్దమట్లగుంది నాయనవారిపల్లి, సలకం చెరువు, గోవిందరాయునిపేట , శోధన పల్లి పోతురాజుకాలవ, జూలా కాలవ భక్తులు పాల్గొన్నారన్నారు.

# రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమమే చంద్రబాబు లక్ష్యం

### సమస్యలు పరిష్కరిస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తాం .. పామిడి పంచాయతీ కార్యాలయంలో ప్రజాదర్బార్ .. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం..

**పామిడి, నవంబర్ 29:**
రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయడు లక్ష్యం అని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. పట్టణంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈసందర్బంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ మాది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని చెప్పామంటే చేసి చూపిస్తామని అన్నివర్గాల ప్రజలకు ఆర్థికంగా చేయూతనందించే క్రమంలో పథకాలను అమలు చేస్తుండటమే అందుకు నిదర్శనం అన్నారు. టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ అభివృద్దే మా లక్ష్యమని ప్రజల సమ్యస్యలను పరిష్కరిస్తూనే నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతూ ప్రత్యేకించి పామిడిని అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. ప్రజాదర్బార్ కార్యక్రమంలో వైదవ్య ఫెన్సెన్ కోసం అనేక అర్జీలు రాగా సిసి రోడ్లు వేయాలని, డ్రైనేజీ కాలువల నిర్మాణం చేపట్టాలని, భూములు సర్వే చేయాలని, పొలాలకు విధ్యుత్ మీటర్లు ఇవ్వాలని, రస్తా వివాదాలను పరిష్కరించాలని 110 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ షర్మిల, ఎంపిడిఓ తేజోష్ణ, డిప్యూటీ ఎంపిడిఓ అశ్వర్థమానాయుడు, ఏపి ఎస్పీడీసీఎల్ ఏఈ మధుసూధన్, ఎంఈఓ జయానాయక్, ఆర్ డబ్యూఎస్ ఏఈ తిరుపాల్ నాయక్, ఏపీఓ ఆదినారాయణమ్మ, దేవాలయాల కార్యనిర్వహణాధికారి కృష్ణయ్య, పి.కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మెన్ బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెటుయార్డు వైస్ చైర్మెన్ కొట్టం మాలిక్, నగరపంచాయతీ మాజీ చైర్మెన్ గౌసుపీర, టిడిపి క్లష్టర్ ఇంచార్జ్ జింకల సంజీవకుమార్, పట్టణ రూరల్ కన్వీనర్లు బొమ్మా మోహన, సురేష్ రెడ్డి, మాజీ కన్వీనర్లు ముసలిరెడ్డి, కరూరు శివశంకర్, నాయకులు మహమ్మద్ రఫీ, గాదిలింగగౌడ్, కూటమి పార్టీల శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాదర్బార్ లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

# జేసీ ప్రభాకర్ రెడ్డి పెళ్లిరోజు సందర్భంగా ప్రత్యేక యాగం

**తాడిపత్రి, నవంబర్ 29:**
స్థానిక శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శనివారం మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి, జేసీ ఉమమ్మ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా జేసీ అభిమానులు దాసరి కిరణ్, రఘు మిత్ర బృందం ఆధ్వర్యంలో వేద పండితులతో ప్రత్యేక యాగం నిర్వహించారు. ఈయాగంలో మునిసిపల్ వైస్ చైర్మన్ షేక్షావలి, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. ఈసందర్భంగా దాసరి కిరణ్, రఘు మాట్లాడుతూ పెళ్లి రోజు జరుపుకుంటున్న తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి, సహధర్మచారిని జేసీ ఉమమ్మలకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు. పరమశివుడు వారికి అష్ట ఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని భగవంతుని ప్రార్థించామన్నారు. యాగం ఆనంతరం 200 మందికి అల్పాహారం అందజేశారు. మధ్యాహ్నం మున్సిపల్ చైర్మన్ చేసి ప్రభాకర్ రెడ్డి దంపతుల పెళ్లి రోజు సందర్భంగా తాడిపత్రి మండలం రమణ మహర్షి ఆశ్రమం నందు దాసరి కిరణ్, రఘు మిత్రబృందం ఆధ్వర్యంలో అనాథ పిల్లలకు మధ్యహ్న భోజన సంతర్పణం గావించారు.



ప్రత్యేక యాగం నిర్వహిస్తున్న దృశ్యం



అన్నసంతర్పణ గావిస్తున్న దృశ్యం

# ప్రజా సమస్యలపై కమ్యూనిస్టులది చారిత్రాత్మక ఉద్యమం

### 10న సీపీఐ వంద సంవత్సరాల వేడుకలు జయప్రదం చేయండి.. సీపీఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి..

**తాడిపత్రి, నవంబర్ 29:**
వంద సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై కమ్యూనిస్టులది చారిత్రాత్మక ఉద్యమమని, డిసెంబర్ 10న సీపీఐ వంద సంవత్సరాల వేడుకలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి పిలుపునిచ్చారు. స్థానిక నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ నందు తాడిపత్రి సీపీఐ నియోజవర్గ కార్యదర్శి తలారి రంగయ్య అధ్యక్షతన శనివారం తాడిపత్రి సీపీఐ నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహించారు. తాడిపత్రి, యాడికి, పెద్దపప్పూరు, పెద్దవడుగూరు మండలాల సీపీఐ నేతలు సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి హాజరవైనారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి నారాయణస్వామి మాట్లాడుతూ వంద సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై కమ్యూనిస్టులది చారిత్రాత్మక ఉద్యమం చేస్తున్నదని, భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తికై వంద సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై కమ్యూనిస్టులది చారిత్రాత్మక ఉద్యమమన్నారు. డిసెంబర్ 10వ అనంతపురంలో జరుగు శత వసంతాల వేడుకల సందర్భంగా పోరాట యోధుల కుటుంబాలకు ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. రానున్న సంవత్సరంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు నెంబర్. పంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో కౌన్సిలర్లుగా పోటీ చేయడానికి సీపీఐ నేతలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. తాడిపత్రి నియోజవర్గ కార్యదర్శి తలారి రంగయ్య మాట్లాడుతూ డిసెంబర్ 10న అనంతపురంలోని లలిత కళాపరిషత్తులో జరుగు వంద సంవత్సరాల సీపీఐ ఆవిర్భావ దినోత్సవంలో పోరాట యోధుల కుటుంబాలకు ఆత్మీయ సన్మానం ఉంటుందన్నారు. వంద సంవత్సరాలలో సీపీఐ అనేక పోరాటాలు చేసిందన్నారు. సీపీఐ దేశ స్వాతంత్ర ఉద్యమంలో అగ్ర భాగాన నిలిచిందని, ప్రజాస్వామ్య, లౌకిక, సామాజిక న్యాయం కోసం, ఉద్యమిస్తూనే మతోన్మాద విధానాలను ఎండగట్టిందన్నారు. జిల్లాలో లక్షలాది ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచిందన్నారు. భూస్వాములకు ఎదురొడ్డి పేద ప్రజలకు భూమిని పంచిన ఘనత సీపీఐ యేదన్నారు. తాగునీరు, సాగునీరు, సాగునీటి ప్రాజెక్టుల కోసం, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి కోసం, కృష్ణ జలాల కోసం అనేక ఉద్యమాలు సీపీఐ నిర్వహించిందన్నారు. హత్య రాజకీయాలకు వ్యతిరేకంగా నిలిచిందన్నారు. నివేశిత స్థలాలు, పక్క ఇళ్ల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించడమే గాక, వేలాది మందికి గుడిసెలు వేయించి ఆశ్రయం కల్పించిందన్నారు. ఎంతో పోరాట ఘన చరిత్ర కలిగిన సీపీఐ వంద సంవత్సరాల వేడుకలలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ తాడిపత్రి మండల కార్యదర్శి నాగ రంగయ్య, పెద్దవడుగూరు సీనియర్ నాయకుడు సూర్యనారాయణ రెడ్డి, పెద్దపప్పూరు మండల కార్యదర్శి చింతా పురుషోత్తం, పెద్దవడుగూరు మండల కార్యదర్శి వెంకట్రాముడు, యాడికి మండల కార్యదర్శి రఫీ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి




సమావేశంలో మాట్లాడుతున్న తాడిపత్రి నియోజకవర్గ కార్యదర్శి రంగయ్య

# ఎస్బిఐలో స్మార్ట్ ఏటీఎం మిషన్ ప్రారంభం

### బ్రాంచ్ మేనేజర్ నాగ సుబ్రహ్మణ్యం.. ట్రైనీ ఎస్ఐ మహేష్..

**బెళుగుప్ప, నవంబర్ 29:**
బెళుగుప్ప ఎస్బిఐలో నూతన ఏటీఎం మిషన్‌ను ప్రజలు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ నాగ సుబ్రహ్మణ్యం, ట్రైనీ ఎస్సై మహేష్ పేర్కొన్నారు. శనివారం ఎస్బిఐ బ్రాంచ్ ముందు భాగంలో నూతన ఏటీఎం మిషన్ ను ప్రత్యేక పూజలు చేసి ముఖ్య అతిథిగా పాల్గొన్న ట్రైనీ ఎస్సై మహేష్, ఏఎస్ఐ రామదాసు తో కలసి మేనేజర్ నాగ సుబ్రహ్మణ్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన ఏటీఎం మిషన్ ప్రస్తుత కాలానికి తగిన విధంగా స్మార్ట్ ఏటీఎం మిషన్ అన్నారు. ప్రజలు స్మార్ట్ ఏటీఎం మిషన్ సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ నాగ సుబ్రహ్మణ్యం, ట్రైనీ ఎస్సై మహేష్, ఏఎస్ఐ రామదాసు, ఎస్ డబ్ల్యూ ఓ సురేష్, క్యాషియర్ ఎర్రిస్వామి, హెడ్ కానిస్టేబుల్ నాయక్, మెసెంజర్ మహేష్, ప్రజలు పాల్గొన్నారు.




బెళుగుప్ప ఎస్బిఐ బ్రాంచ్‌లో నూతన స్మార్ట్ ఏటీఎం మిషన్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం



బెళుగుప్ప ఎస్బిఐ బ్రాంచ్‌లో నూతన స్మార్ట్ ఏటీఎం మిషన్‌ను ప్రారంభిస్తున్న బ్రాంచ్ మేనేజర్ నాగ సుబ్రహ్మణ్యం, ట్రైనీ ఎస్సై మహేష్, ఏఎస్ఐ రామదాసు



పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా మాట్లాడుతున్న రెవిన్యూ అధికారులు

# ఎస్సీ ఎస్టీ హక్కులను సద్వినియోగం తెలుసుకోండి

**కనేకల్, నవంబర్ 29:**
భారత రాజ్యాంగం వెనుకబడిన తరగతుల వారికి కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకోవాలని రెవిన్యూ అధికారులు తెలిపారు. పౌర హక్కుల దినోత్సవం పురస్కరించుకొని శనివారం సంజయ్ నగర్ వాసులకు అవగాహన కల్పించారు. కనేకల్ విఆర్ఓ ఓ కరణం పవన్ మాట్లాడుతూ రాజ్యాంగం అద్భుతమైన అవకాశాలను కల్పించిందని వాటిని సక్రమంగా వినియోగించుకోవడంలో వెనుకబడిన తరగతుల వారు విఫలమవుతున్నారన్నారు. పౌర హక్కులను తెలుసుకొని వాటిని సద్వినియోగం చేసుకుంటూ సమాజంలో గొప్పగా ఎదగాలన్నారు. కానీ కొంతమంది పౌర హక్కులను సద్వినియోగం చేసుకోకుండా వాటిని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. అదేవిధంగా చట్టాల గురించి సైతం అవగాహన చేసుకుని వాటిల్లో నెలకు తెలుసుకొని గొడవల కు వెళ్లకుండా జాగ్రత్తగా మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బందితో పాటు ఎంపీడీవో పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



సునీల్ కుమార్‌ను సన్మానిస్తున్న వివిధ గ్రామాల ప్రజలు

# బ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షుడు సునీల్ కుమార్‌కు సన్మానం

**గుత్తి, నవంబర్ 29:**
గుత్తి మండల గౌతమి గాయత్రి బ్రాహ్మణ నూతన ఉపాధ్యక్షుడు సునీల్ కుమార్‌ను మండల నాయకులు ఘనంగా సన్మానించారు. పట్టణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో శ్రీపురం, బేతేపల్లి, ఊటకల్లు, ఊబిచర్ల, బ్రాహ్మణపల్లి, ధర్మాపురం, నేమతాబాద్, తురకపల్లి తదితర గ్రామానికి చెందిన వైసీపీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పూలమాల వేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సునీల్ కుమార్ కి గుత్తి మండల గౌతమి గాయత్రి బ్రాహ్మణ నూతన ఉపాధ్యక్షుడు గా నియమితులైన సందర్భంగా వారిని సన్మానించడం జరిగిందని , బ్రాహ్మణ సంఘ నాయకులతో కలిసి గుత్తి పట్టణం మరియు మండలం లోని దేవాలయాలను అభివృద్ధి చేయాలని, అర్చకులను మరింత ప్రోత్సహించాలని, బ్రాహ్మణుల అభివృద్ధికి పూజారుల సంక్షేమానికి కృషి చేయాలని,ఎంతోమంది బ్రాహ్మణులు గొప్ప మేధావులు అయి ఈ రోజున గొప్ప ఉన్నత స్థానాల్లో రాణిస్తున్నారని వారి బాటలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ రాష్ట్ర నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య యాదవ్, మండల కన్వీనర్ గంగరాజు, మండల ఉపాధ్యక్షుడు నేమతాబాద్ రఘునాథరెడ్డి,పట్టణ ఉపాధ్యక్షుడు రంగస్వామి, సీనియర్ నాయకులు జీపు రమణ, ధర్మాపురం పగడాల శ్రీనివాసులు, సూర్యనారాయణ రెడ్డి, విశ్వనాథ రెడ్డి, హరికృష్ణ, పులప్ప, రాము, లక్ష్మిరెడ్డి,కిష్ట, కోదండ, రమణ, జల్లి చందు, మాజీ ఎంపిటీసీ వెంకటేశ్వర్ రెడ్డి, ఊటకల్లు సుధాకర్, బేతేపల్లి నాగరాజు, ప్రతాప్, కంబయ్య, ఎస్సి సెల్ అధ్యక్షులు బేతేపల్లి ఆంజనేయులు, బ్రాహ్మణపల్లి సంజీవ్ రెడ్డి , వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యాడికి సిఐగా శ్రీనివాసులు నియామకం

**యాడికి, నవంబర్ 29 :**
యాడికి అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ నూతన సీఐ గా శ్రీనివాసులును నియమిస్తూ అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ శనివారం ఆదేశాలు జారీ చేశారు. యాడికి సిఐగా విధులు నిర్వహిస్తూ విఆర్ కు వెళ్లిన ఈరన్న స్థానంలో శ్రీనివాసులు నియమిస్తున్నట్లు అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

# టౌన్ బ్యాంకు ఛైర్మన్ మురళీధర్ జన్మదిన వేడుకలు

**అనంతపురం రూరల్, నవంబర్ 29:**
అనంతపురం టౌన్ బ్యాంకు ఛైర్మన్ జె.ఎల్. మురళీధర్ జన్మదినం సందర్భంగా జిల్లా టీడీపీ నాయకులు పి. బాబా ఫక్రుద్దీన్ వలి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



కాలనీవాసులకు విరాళం అందజేస్తున్న టిడిపి కన్వీనర్ ముబారక్

# గంగమ్మ జాతరకు రూ.50 వేలు విరాళం

**ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ..**

**తలుపుల, నవంబర్ 29:**
మండలంలోని గంజివారిపల్లి ఎస్సీ కాలనీలో జరిగే నడివీధి గంగమ్మ జాతరకు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ 50 వేల రూపాయల విరాళాన్ని ఇచ్చారు. ఈ మొత్తాన్ని తెలుగుదేశం పార్టీ తలుపుల మండల కన్వీనర్ ముబారక్ చేతుల మీదుగా కాలనీవాసులకు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మాజీ అభివృద్ధి కమిటీ చైర్మన్ భార్గవరెడ్డి బూత్ కన్వీనర్ అక్బర్ బాషా, నాగేంద్ర, ముస్తఫా, ఆదిల్ భాష, ఖాదిర్ ఎస్సీ కాలనీవాసులు పాల్గొన్నారు.

# బాలికను మోసం చేసిన యువకునిపై ఫోక్సో కేసు

**ధర్మవరం రూరల్ సీఐ ప్రభాకర్ ..**

**బత్తలపల్లి, నవంబర్ 29:**
బాలికను మాయమాటలతో నమ్మించి లోబర్చుకున్న యువకునిపై ఫోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు ధర్మవరం రూరల్ సీఐ ప్రభాకర్ తెలిపారు. శనివారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండలంలోని దంపెట్ల గ్రామానికి చెందిన ఈడిగ హరీష్ గ్రామానికి చెందిన మైనర్ బాలికను ప్రేమిస్తున్నానంటూ, పెళ్లి చేసుకొని బాగా చూసుకుంటాను అని నమ్మించి బాలికను తనతో పిలుచుకొని వెళ్లి బాలికతో శారీరకంగా కలిసి మోసం చేసినాడని జరిగిన విషయం బాలిక తన తండ్రితో చెప్పినట్లు తెలిపారు. దీంతో బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్మవరం రూరల్ సీఐ విచారణ చేపట్టినట్లు తెలిపారు. ఫోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేసి యువకుడిని కోర్టులో హాజరు పర్చినట్లు తెలిపారు. జడ్జి 14 రోజులు పాటు రిమాండ్కు ఆదేశించినట్లు తెలిపారు.



రైతుకు అన్నదాత సుఖీభవ పత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు

# రొళ్లకొండలో అన్నదాత సుకీభవ కార్యక్రమం

**రొళ్ల, నవంబర్ 29 :**
మండలంలోని రొళ్లకొండలో శనివారం ఏపీఐఐసి డైరెక్టర్ రామక్రిష్ణ ఆధ్వర్యంలో అన్నదాత సుకీభవ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగా ఇంటింటికి వెళ్లి అన్నదాత సుఖీభవ పత్రాలను రైతులకు అందజేశారు. ఈకార్యక్రమంలో రొళ్ల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జి. కె. ఈరన్న ఏపీఐఐసి డైరెక్టర్ రొళ్లకొండ రామకృష్ణ, యువ నాయకులు ఆనంద్,కాకి వైస్ సర్పంచ్ రాజు,కె.టి. గోవిందరాజు, బ్యాంక్ బాలరాజు కార్యకర్తలు పాల్గొన్నారు.



అన్నదాత సుఖీభవపై అవగాహన కల్పిస్తున్న ఏపీఐఐసి డైరెక్టర్ రామక్రిష్ణ

# 4 కోడ్లుగా విభజించడంతో కార్మికుల హక్కులు నిర్వీర్యం

**ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్..**

**పుట్టపర్తి, నవంబర్ 29:**
ప్రభుత్వాలు నాలుగు కోడ్స్‌గా విభజించడంతో కార్మికుల హక్కులు నిర్వీరమవుతున్నాయని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు సురేంద్ర చౌదరి అధ్యక్షతన జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రావులపల్లి రవీంద్రనాథ్ మాట్లాడుతూ దేశంలో సంపద సృష్టిస్తున్న కార్మికులు రైతన్నల పైన ప్రభుత్వాలు ఇబ్బందులు కలిగించే చట్టాలను తీసుకొస్తున్నాయన్నారు. ఏఐటియుసి కార్మిక వర్గానికి కావలసిన చట్టాలను పోరాటాలు చేసి సాధించిందన్నారు. 44 చట్టాలను ఏఐటీయూసీ పోరాట ఫలితంగా సాధ్యమైందన్నారు. కార్మిక సంఘం ఏర్పాటుకు ఏఐటియుసి సాధించిందన్నారు. ఏఐటీయూసీ కార్మికుల వేతనం 26000 ఇవ్వాలని పోరాటం చేసిందన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన పాలకులు అమలు చేయడం లేదన్నారు. నాలుగు లేబర్ కోడ్స్ ను అమలు చేస్తే 29 చట్టాలు రద్దు అవుతాయని దాని ఫలితంగా కార్మికులు తీవ్రంగా నష్టపోవాల్సిందన్నారు. కార్మిక యూనియన్ ఏర్పాటు చేయాలంటే 100కు పైగా కార్మికులు ఉండాలని లేబర్ కోడ్స్ నిర్ణయిస్తుందన్నారు. దీని ఫలితంగా సమ్మె నోటి శివ్వాలంటే 60 రోజులు సమయం ఉండాలి అన్నారు. 4లేబర్ కోడ్స్ రద్దుచేయాలన్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించడమే ప్రజావేదిక ముఖ్య ఉద్దేశం

**ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజావేదిక .. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు..**

**అగళి, నవంబర్ 29 :**
మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. రైతులు భూసమస్యలు, వన్ బి,అడంగల్, పట్టాదారు పాసుపుస్తకం, ప్రభుత్వ ఇల్లు, ఆసుపత్రి బిల్లులు, విద్యుత్ సమస్యలు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ వంటి సమస్యలను ఏకరువు పెట్టారు. అర్జీలను త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి అన్ని మండలాల కన్వీనర్లు, సింగిల్ విండో అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కౌన్సిలర్లు, అనుబంధ సంఘాల నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

# ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు ఘన సన్మానం

**నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి రవికుమార్..**

**అగళి, నవంబర్ 29 :**
టీటీడీ పాలకమండలి సభ్యులు, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆశీస్సులతో నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శిగా నూతనంగా నియమితులైన అగళి మండలం కరిదాసనపల్లి గ్రామానికి చెందిన రవికుమార్ శనివారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తికి పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని నియోజకవర్గ మండలాల తెలుగు యువత అధ్యక్షులు ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసమూర్తిని సన్మానిస్తున్న నాయకులు

# ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు

**ఎంఈఓలు కృష్ణమూర్తి రాజు, చంద్రశేఖర్ నాయుడు..**

**అగళి, నవంబర్ 29 :**
ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు శనివారం మండలంలోని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహించినట్లు ఎంఈఓలు కృష్ణమూర్తి రాజు, చంద్రశేఖర్ నాయుడు తెలిపారు. ఇందులో భాగంగా త్రోబాల్, క్రికెట్ పోటీలు నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఉపాధ్యాయినులకు త్రో బాల్, ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. క్రికెట్ టోర్నమెంట్‌లో ఎంఈఓ కెప్టెన్‌గా, మిగిలిన సభ్యులను రెండు జట్లుగా విభజించి టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ పోటీలో గెలుపొందిన జట్లు మడకశిర డివిజన్లో డిసెంబర్ 13, 4 తేదీల్లో జరుగనున్న టోర్నమెంట్లో పాల్గొంటుందని అన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ -1 కృష్ణమూర్తి రాజు, చంద్రశేఖర్ నాయుడు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. క్రికెట్ పోటీలో నారాయణస్వామి, రామాంజనేయులు, శంకరయ్య, ప్రకాష్, మధు, నాగార్జున, రసూల్, నాగరాజు, కుమార్, జిలాన్, భరత్, ప్రశాంత్,సురేష్, మోహన్ విన్నర్‌గా నిలిచారు. త్రో బాల్ పోటీలో విజయకుమారి, ప్రతిభ, కావ్య, సాయిరూప, నాగవేణి,న ఫారున్నీసా, శ్రీదేవి, నిర్మల విన్నర్లుగా నిలిచారు. ఈ సందర్భంగా ఎంఈఓ చంద్రశేఖర్ నాయుడు విజేతలకు అభినందనలు తెలియజేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు క్రీడలు అవసరం అనే సంకల్పంతో విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ సలహా మేరకు ప్రభుత్వ ఆదేశాలతో మండలాలు, డివిజన్లు, జిల్లాల వారీగా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఫైనల్‌గా అమరావతిలో క్రీడా పోటీలు నిర్వహింస్తామన్నారు.




క్రికెట్ పోటీలో పాల్గొన్న ఉపాధ్యాయులు



త్రోబాల్ పోటీలో పాల్గొన్న ఉపాధ్యాయినులు

# ఘనంగా శ్రీ లక్ష్మీ రంగనాథ స్వామి లక్ష దీపోత్సవం

**అమరాపురం, నవంబర్ 29:**
కర్ణాటక రాష్ట్రం సిరా నియోజకవర్గం హెూలీ కుంట గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీ రంగనాథ స్వామి దేవాలయం. శనివారం ఉదయం నుండి శ్రీ లక్ష్మీ రంగనాథ స్వామికి అర్చకులు పాండురంగప్ప స్వామి విశేష పూజలు, అభిషేకం, కుంకుమార్చన, పూజలు ఘనంగా నిర్వహించారు. సాయంకాలం అర్చకులు పాండురంగప్ప స్వామి మహా మంగళహారతి తీర్థప్రసాదాలు అందజేశారు. రాత్రి శ్రీ లక్ష్మీ రంగనాథ స్వామికి మహిళలు అధిక సంఖ్యలో లక్ష దీపాలను వెలిగించి తమ మొక్కుబడును తీర్చుకున్నారు. కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని లక్ష దీపాలను వెలిగించారు. భక్తాతులందరికీ అన్నదానం నిర్వహించారు.



లక్ష దీపోత్సవాలు. దీపాలకు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



పూలతో అలంకరణ శ్రీ లక్ష్మీ రంగనాథ స్వామి. శ్రీ లక్ష్మీ రంగనాథ స్వామికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు



కార్యక్రమంలో మాట్లాడుతున్న జడ్పిటిసి ఉమేష్

# చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**తహసీల్దార్ సుబ్బారావు..**

**అగళి, నవంబర్ 29 :**
చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ సుబ్బారావు పేర్కొన్నారు. శనివారం అగళి ఎస్సీ కాలనీ ఆర్‌డిటి భవనంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పిటిసి ఉమేష్ ఎంపీడీవో గంగాధర్ తాసిల్దార్ సుబ్బారావు స్థానిక సర్పంచ్ లక్ష్మమ్మ హనుమంతరాయప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి హక్కులు చట్టాలు బాధ్యతలు గురించి వివరించారు.కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎంఆర్సి వెంకటేష్ బాబు,వీఆర్వో దొడ్డేగౌడ్, కానిస్టేబుల్ వెంకటేష్,ఎస్సీ కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.



ఎంపీడీవోను సన్మానిస్తున్న బీసీ బాయ్స్ హాస్టల్ వార్డన్ సికిందర్ బాష

# ఎంపీడీఓ జి.గంగాధర్‌కు ఘన సన్మానం

**బీసీ బాయ్స్ హాస్టల్ వార్డెన్ సికిందర్ బాష..**

**అగళి, నవంబర్ 29 :**
అగళి మండలం ఎంపీడీవో జి.గంగాధర్‌ను శనివారం బీసీ బాయ్స్ హాస్టల్ వార్డెన్ సికిందర్ బాష మర్యాదపూర్వకంగా కలసి పూలమాల శాలువా వేసి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గుడిబండ ఏఓగా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై అగళి ఎంపీడీవోగా వచ్చినట్లు తెలిపారు. వెనుకబడిన ప్రాంతమైన ఈ మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపించడానికి కృషి చేయాలని వార్డెన్ కోరారు. స్పందించిన ఎంపీడీవో మీ అందరి సహకారంతో మండల అభివృద్ధికి పాటుపడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# లక్ష్మీ నరసింహస్వామికి అభిషేకం

**అమరాపురం, నవంబర్ 29:**
కర్ణాటక రాష్ట్రం పావుగడ నియోజకవర్గం నిడుగల్లు క్షేత్రంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శనివారం ఉదయంస్వామికి ప్రత్యేక విశేష పూజలు, సహస్ర నామార్చన, ప్రాకారోత్సవం, అభిషేకం పూజలను అర్చకులు హరీష్ బట్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు తెచ్చిన పూలతో శ్రీ లక్ష్మీనరసింహస్వామిని అలంకరించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా మంగళహారతి తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు.



శ్రీ లక్ష్మీ నరసింహస్వామికి పూలతో అలంకరణ



శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ప్రాకారోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం



ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మి నారాయణ లక్ష్మి నారాయణను సన్మానిస్తున్న ప్రధానోపాధ్యాయులు

# అంకిత భావంతో పనిచేస్తేనే మంచి గుర్తింపు

**రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మినారాయణ ..**

**రొళ్ల, నవంబర్ 29 :**
విధినిర్వహణ లో ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేస్తేనే మంచి గుర్తింపు లభిస్తుందని రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మినారాయణ పేర్కొన్నారు. మడకశిర మండలం సిద్ధగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న కృష్ణమూర్తి పదవీ విరమణ పొందారు. ఈసందర్బంగా అతనిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కుంచితటిగ, వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మి నారాయణ, మండల విద్యాధికారి భాస్కర్, నరసింహ మూర్తి, మాజీ సర్పంచ్ నారాయణ గౌడ్, ప్రధానోపాధ్యాయులు సునీత, బుళ్ళసముద్రం ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మినారాయణ



పెద్దతుంబళం పీహెచ్సీలోనే వైద్య సేవలు అందించాలని వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## పెద్దతుంబళం పీహెచ్సీలోనే వైద్య సేవలు అందించాలి

**బసలదొడ్డి గ్రామస్థుల వినతి..**

**పెద్దకడబూరు, నవంబర్ 29 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని బసలదొడ్డి గ్రామ ప్రజలకు ఆదోని మండలం పెద్దతుంబళం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే వైద్య సేవలు అందించాలని బసలదొడ్డి గ్రామస్థులు శనివారం వైద్యాధికారిణికి వినతిపత్రం అందజేశారు. గత కొన్నేళ్లుగా పెద్దతుంబళం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే బసలదొడ్డి గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని గ్రామ పెద్దలు శివరాం, మల్లేష్ తెలిపారు. అయితే ఇటీవల హెచ్ మురవణి ఆరోగ్య ఉప కేంద్రానికి వెళ్లాలని ఇక్కడి వైద్యులు తెలపడంతో అవాక్కయ్యామన్నారు. తమ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండే పెద్దతుంబళం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందే వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలపై తల్లులకు అవగాహన

**కోసిగి, నవంబర్ 29 :**
సమాజంలో జరుగుతున్న బాల్యవివాహాలపై అంగన్వాడి కేంద్రాలకు సంబంధించిన తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. శనివారం కోసిగిలోని 5వ అంగన్వాడి కేంద్రంలో ఈ సీసీఈ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశం కు తల్లులు బాలింతలు, గర్భిణీ స్త్రీలు హాజరైయ్యారు. ఈ కార్యక్రమం కు ముఖ్యఅతిథిగా హాజరైన స్కూల్ హెచ్ ఎమ్ సంజన్న మాట్లాడుతూ 3 సంవత్సరాల నుండి 5 సంవత్సరాల పిల్లలను సంబంధించిన అంగన్వాడి కేంద్రాలలో చేర్పించాలని, అలాగే వారికి ఇళ్లల్లో మంచి ఆహారం పెట్టాలని తెలిపారు. బయట అంగళ్ళల్లో దొరికే చిరుతిళ్ళు పిల్లలకు పెట్టారాదన్నారు. అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు ని నిండిన తరువాత పెళ్లిళ్లు చేయాలని సూచించారు. చిన్న వయస్సులో పెళ్లిళ్లు చట్టరీత్యా నేరమని, ఆరోగ్యానికి కూడా మంచిదికాదని తెలిపారు. ఇందులో అంగన్వాడి టీచర్లు హెబ్సిబారాణి, మద్దమ్మ, పద్మ, సువర్ణ రాములమ్మ,పద్మ,శశి రేఖ, పద్మ నాగరత్న తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హెచ్ ఎమ్ సంజన్న

## కారుణ్య నియామకాలు తక్షణమే చేపట్టాలి

**నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షులు సుమాల చార్లెస్ ..**

**ఎమ్మిగనూరు, నవంబర్ 29 :**
ఎమ్మిగనూరు మున్సిపాలిటీలో పనిచేస్తూ మరణించిన 13 మంది పారిశుద్ధ కార్మిక కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల కింద అవుట్సోర్సింగ్ ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ సిపిఐ పట్టణ కార్యదర్శి రంగన్న, ఏఐటీయూసీ నాయకులు తిమ్మ గురుడు, ఐఎఫ్టియు నాయకులు ప్రసాద్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్షలు 13వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలకు నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షులు, మండల కార్యదర్శి కె. ఏసురాజు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షులు సుమాల చార్లెస్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి 2025 నవంబర్ వరకు అనగా నేటి వరకు ఎమ్మిగనూర్ మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ కార్మికులు ఎవరైతే చనిపోయారో వాళ్ల కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. అధికారులు కారుణ్య నియామకాలు చేపట్టడంలో నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గత 12 రోజుల నుండి నిరాహార దీక్షలకు పూనుకున్న పారిశుద్ధ కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని తక్షణమే కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కారుణ్య నియామకాలు చేపట్టడంలో ఉన్నత అధికారులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. కాబట్టి అధికారులు తక్షణమే స్పందించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు గత 12 రోజుల నుండి ఎమ్మిగనూరులో మున్సిపాలిటీ ఆఫీస్ ముందు పారిశుద్ధ కార్మిక కుటుంబాలు రిలే నిరాహార దీక్షకు నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షులు సుమాల చార్లెస్ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి యేసురాజు మరియు ప్రసన్న కుమార్ కలగట్ల గ్రామ నాయకులు ఏసన్న ఈరన్న, భాస్కర్, చిన్న తదితరులు పాల్గొన్నారు,



దీక్షలకు సంఘీభావం తెలిపిన నాయకులు

## వైభవంగా శ్రీ ఆంజనేయ స్వామి రథోత్సవం

**పెద్దకడబూరు, నవంబర్ 29:**
పెద్దకడబూరు మండల పరిధిలోని పీకలబెట్ట గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి రథోత్సవం శనివారం అశేష భక్తవాహిణి నడుమ కన్నుల పండుగగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు కార్తీకమాసం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ ఆంజనేయ స్వామికి జలాభిషేకం, పుష్పాలంకరణ, ఆకుపూజ, కుంకుమార్చన, బిల్వార్చన, పంచామృతాభిషేకంతో ప్రత్యేక పూజలు చేశారు. స్వామి దర్శనార్థం వచ్చిన భక్తులకు ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం శ్రీ ఆంజనేయ స్వామి ఉత్సవమూర్తులను సుందరంగా అలంకరించిన స్వామివారి రథంపై ప్రతిష్టించి అశేష భక్తవాహిణి నడుమ రథోత్సవం రమణీయంగా సాగింది. రథోత్సవాన్ని పురస్కరించుకొని చిన్నారులు కలసాలతో ఊరేగింపుగా వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి భజన బృందంచే భజన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మూలింటి లక్ష్మి, వైసీపీ బూత్ కమిటీ మండల అధ్యక్షులు మూలింటి మూకిరెడ్డి, టీడీపీ నాయకులు తోవి ఈరన్న, పెద్ద హనుమంతు, వైస్ సర్పంచ్ నాగరాజు, ఈరన్న, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలు అందుకున్న శ్రీ ఆంజనేయ స్వామి





ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మహిళలు. రమణీయంగా సాగుతున్న శ్రీ ఆంజనేయ స్వామి రథోత్సవం

## ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రైతాంగానికి భరోసా

**టీడీపీ యువనేత నాగేంద్ర ..**

**పెద్దకడబూరు, నవంబర్ 29 :**
ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రైతాంగానికి భరోసా అని టీడీపీ యువనేత నాగేంద్ర స్పష్టం చేశారు. శనివారం పెద్దకడబూరు మండల పరిధిలోని కంబళదిన్నె గ్రామంలో మంత్రాలయం టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు రైతన్న కోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి అన్నదాత సుఖీభవ పథకం కింద చేకూరిన లబ్ధిని రైతులకు వివరించారు. రైతులను కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు పంపిన అన్నదాత సుఖీభవ పథకం లబ్ధి పత్రాన్ని అందజేశారు. అనంతరం రైతుల ఇళ్లకు వెళ్లి నీటి భద్రత, ప్రభుత్వ మద్దతు ధర గురించి వివరించి, రైతుల సమస్యలు తెలుసుకుని సూచనలు, సలహాలు ఇచ్చారు. గత వైసీపీ ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకునేలా ఎన్నో కార్యక్రమాలు చేపడుతూ రైతు ప్రభుత్వంగా మారిందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతన్నలకు పెట్టుబడి సాయం కింద ఏడాదికి రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో మాదన్న, గ్రామ టీడీపీ నాయకులు, డీలర్ శంకర్, ఫీల్డ్ అసిస్టెంట్ భీమేష్, డీలర్ ఉలిగప్ప, హనుమంతు, పెద్ద ఈరన్న తదితరులు పాల్గొన్నారు.



కంబళదిన్నెలో రైతన్న కోసం కార్యక్రమం నిర్వహిస్తున్న టీడీపీ యువనేత నాగేంద్ర



కంబళదిన్నెలో రైతన్న కోసం కార్యక్రమం నిర్వహిస్తున్న టీడీపీ యువనేత నాగేంద్ర

## రైతన్న సేవలో కూటమి ప్రభుత్వం

**ఉత్సాహంగా గ్రామాల్లో రైతన్న మీకోసం కార్యక్రమం..**

**కోసిగి, నవంబర్ 29 :**
రైతన్నకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ రైతన్న సేవలో మన కూటమి ప్రభుత్వం దూసుకు పోతుందని కోసిగి మండలం టీడీపీ అధ్యక్షుడు పల్లెపాడు రామిరెడ్డి, మార్కెట్ యాడ్ చైర్మన్ నర్సారెడ్డి లు అన్నారు. శనివారం నాడు వారు కోసిగి మండలం పరిధిలోని చిర్తనకల్లు లో వ్యవసాయ అధికారి వరప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన రైతన్న మీ కోసం కార్యక్రమంనకు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సమస్యలు వినడమే కాదు, రైతుల వద్దకే ప్రభుత్వం వెళ్లే రోజులు తిరిగి వచ్చాయని కూటమి ప్రభుత్వం ద్వారా నిరూపితం అయిందనివారు అన్నారు . రైతు ఇంటికి వెళ్లి అన్నదాతలతో నేరుగా మాట్లాడిన మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు చిర్తనకల్ గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నట్లు వారు తెలిపారు. కూటమి ప్రభుత్వం తీసుకు వచ్చిన సూపర్ సిక్స్ పథకాల అమలుపట్ల రైతుల్లో కనిపిస్తున్న విశ్వాసాన్ని స్వయంగా గమనించామని అన్నారు. గతంలో నెలలు గడిచిన ధాన్యపు బిల్లులు జమఅయ్యేవి కాదని రైతులు చెప్పడం జరిగిందని కానీ ఈరోజు ప్రభుత్వం నేరుగా ధాన్యం కొనుగోలు చేసి న 24 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. సూపర్ సిక్స్ భాగంలో అన్నదాత సుఖీభవ కింద రెండవ విడత 7వేలు రూపాయలు జమ చేశారన్నారు. మొదటి విడత ఆగస్టులో 7వేలు నవంబర్ లో రెండో విడత మొత్తం కలిపి 14వేలు రైతుల ఖాతాలో జమ చేశారని తెలిపారు.
తెలుగుదేశం పార్టీ నిరంతరము రైతులను, మస్త్య కారులను ఎల్లప్పుడూ ఆదుకునే ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వ మే నని గుర్తు చేశారు. మన ప్రభుత్వమే ఉల్లి రైతులను నష్టాల్లో ఉన్నప్పుడు రైతులను గుర్తించి రైతులను నష్టపోకుండా చూడాలని వెంటనే నారా చంద్రబాబు నాయుడు క్వింటానికి 1200 రూపాయల చొప్పున ప్రభుత్వమే కొనడం జరిగినదన్నారు అదేవిధంగా అకాల వర్షం వల్ల ఉల్లి రైతులు తమ పొలాల్లోనే వదిలేయడం వల్ల పెద్ద మనసుతో ఆలోచన చేసి హెక్టారుకు 50 వేల రూపాయల చొప్పున రైతుల ఖాతాలకు జమ చేస్తానని హామీ ఇవ్వడం జరిగినదన్నారు ఇంతటి గొప్ప ప్రభుత్వానికి రైతులు ఎల్లప్పుడూ అండగా ఉంటూ ఆశీర్వదించాలని రైతులను కోరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు తోవి రామకృష్ణ జక్కినగెని వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ వక్రాన్ని వెంకటేశ్వర్లు, హెూలగుంద కోసిగయ్య, సాతనూరు కోసిగయ్య, షోరూం వీరేష్, కొరివి అనుమప్ప, పరసాని విష్ణు, చిర్తనకల్ గురు స్వామి,చిన్నారెడ్డి,బుడ్డన్న, మహాదేవ, రాజు మరియు వ్యవసాయ అధికారులు సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



చిర్తనకల్లులో రైతన్న మీ కోసం కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నేతలు రామిరెడ్డి, నర్సారెడ్డి



దొడ్డిలో జరిగిన రథోత్సవం

## దొడ్డిలో ఘనంగా శ్రీ తిరుమలేశ్వర స్వామి రథోత్సవం

**కోసిగి, నవంబర్ 29 :**
కోసిగి మండలం పరిధిలోని దొడ్డి గ్రామంలో వెలసిన శ్రీ తిరుమలేశ్వర స్వామిరథోత్సవం శనివారం నాడు అశేష భక్తుజన హర్ష ధ్వనుల మధ్య ఘనంగా జరిగింది. పూజలు కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న రథోత్సవం సందర్భంగా ఉదయం నుండే దొడ్డి, బేలగల్లు గ్రామస్తులు తిరుమలేశ్వర స్వామి ని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం భారీగా తరలి వచ్చిన భక్తుల మధ్య , గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గోవిందా నామస్మరణతో రథోత్సవం జరిగింది. రథోత్సవం సందర్భంగా టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి, వైసీపీ నాయకులు ప్రదీప్ రెడ్డి మురళీమోహన్ రెడ్డి లు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఇందులో టీడీపీ నాయకులు వైసీపీ నాయకులు ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు. రథోత్సవం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుకాకుండా ఎస్సై రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు నిర్వహించారు.



కరపత్రాలు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే బివి

## 14న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

**కరపత్రాలు, గోడపత్రికలు విడుదల..**

**ఎమ్మిగనూరు, నవంబర్ 29 :**
డిఈఎఫ్ ఆధ్వర్యంలో డిసెంబర్ 14న తాలుకాలోని ఎమ్మిగనూరులోని కుర్ణి కళ్యాణ మండపంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర దివ్యాంగుల సాధికారత ఫోరం(డిఈఎఫ్) గౌరవాధ్యక్షులు మల్లేల ఆల్ఫ్రెడ్ రాజు, అధ్యక్షులు బి సి నాగరాజు తెలిపారు. ఎమ్మిగనూరు పట్టణంలోని శాసనసభ్యులు డాక్టర్ బివి జయ నాగేశ్వర రెడ్డి నివాసంలో ఈ మేరకు కరపత్రాలు, గోడపత్రికలు విడుదల చేశారు. సమావేశానికి హాజరుకావాలని ఎంఎల్ఏను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరు అవుతానని, దివ్యాంగులకు ఎప్పుడు వెన్నంటి ఉండడమే గాక వారికి అండ, దండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఈఎఫ్ జిల్లా మహిళా విభాగం సభ్యురాలు, తాలుకా డిఈఎఫ్ అధ్యక్షులు శాకం వెంకటేశ్వర్లు, టౌన్ అధ్యక్షులు ఇస్మాయిల్, మండల అధ్యక్షులు ఎం రామకృష్ణ, కో-కన్వీనర్స్ ఉసేని, మహేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీస్ ముస్తాక్, రాజశేఖర్ గౌడ్, ఆఫీసు బాయ్ నర్సింహులు, మీడియా విభాగం సభ్యులు సోమప్ప, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బి.వి దిగ్భ్రాంతి

**ఆదోని, నవంబర్ 29:**
ఎమ్మిగనూరు మండలం కోటేకల్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటనపై ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద స్థలాన్ని చేరుకుని ఘటనను స్వయంగా పర్యవేక్షించారు. ఎమ్మిగనూరు శాసన అక్కడి పరిస్థితులను స్థానికులతో, అధికారులతో తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదంపై సంబంధిత అధికారులతో మాట్లాడి వివరాలు సేకరించారు. ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణం మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు చిన్నారులతో సహా ఐదుగురు మృతి చెందడం బాధాకరమని ఎమ్మెల్యే విచారం వ్యక్తం చేశారు.

## ఎదురెదురుగా వచ్చిన రెండు కార్లు ఢీ.. ఐదుగురు మృతి మృతులు కర్నాటక వాసులు..

ఆదోని, నవంబర్ 29:
ఆదోని డివిజన్ కోటేకల్ గ్రామం సమీపంలో జాతీయ రహదారి మలుపు వద్ద రెండు కార్లు ఎదురెదురుగా వచ్చి ఢీ కొట్టిన ప్రమాదంలో కర్ణాటకకు చెందిన ఐదుగురు మృతి చెందారు. మృతులంతా కూడా కర్ణాటక వాసులే. రాఘవేంద్ర స్వామి దర్శనానికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. తెల్లవారుజామున సుమారు 3:00 గంటల ప్రాంతంలో ఎమ్మిగనూరు మండలం పరిధిలోని కోటేకల్ క్రాస్/కొండ మలుపు వద్ద ఒక ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. మారుతి స్విఫ్ట్ డిజైర్ కారు, టయోటా ఫార్చ్యూనర్ ఎస్యూవీ ఎదురెదురుగా బలంగా ఢీకొన్నాయి. స్విఫ్ట్ డిజైర్ కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు చిన్నారులు సహా మొత్తం ఐదుగురు ప్రమాదం తీవ్రతకు అక్కడికక్కడే మృతి చెందారు. ఫార్చ్యూనర్ వాహనంలో ప్రయాణిస్తున్న మరో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని వెంటనే చికిత్స నిమిత్తం కర్నూల్ ఆసుపత్రికి తరలించారు.
మృతి చెందిన ఐదుగురు కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా, చిక్కహొసల్లి గ్రామానికి చెందినవారుగా గుర్తించారు మృతుల్లో వెంకటేశప్ప (60), ఆయన కూతురు మీనాక్షి (32), అల్లుడు సతీశ్ (36), మనవళ్లు రుత్విక్, బన్నీగౌడ్ ఉన్నారు. అతివేగం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బంధువులు ఆదేశాల మేరకు పోస్టుమార్టం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్నట్లు సమాచారం.
ఇదే ప్రాంతంలో నెలరోజు క్రితం పత్తి తెంచడానికి కప్పటి గ్రామం నుండి ఎమ్మినూరు ప్రాంతానికి ఆటోలో వెళుతున్న కూలీలు రోడ్డు ప్రమాదానికి గురై

## దైవదర్శనానికి వెళ్తూ మృత్యుఒడిలోకి..

ఇద్దరూ చనిపోయారు. కూలీలతో వెళ్తున్న ఆటోను టాటా ఏసీ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగి కప్పటి గ్రామానికి చెందిన ఇద్దరు కూలీలు మృతి చెందడం జరిగింది. అదే ప్రాంతానికి సమీపంలో కోటేకల్ క్రాస్ వద్ద ఎదురుగా వస్తున్న కారులో ఢీకొట్టడంతో కర్ణాటకలోని ఒకే కుటుంబానికి చెందిన వారు మృతి చెందడం పైన వారి కుటుంబాల్లో తీవ్రమైన ఆవేదన వ్యక్తం అయింది. సమాచారం అందుకున్న బంధువులు ఆసుపత్రికి రావడంతో బంధువులు కన్నీరుగా విలపిస్తున్నారు. ఎమ్మిగనూరు వైపు నుండి వస్తున్న కారు, ఆదోని నుండి వస్తున్న మరో కారు ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. తెల్లవారుజాము కావడంతో మంచు కారణంగా మంచులో వాహనాలు కనపడకపోవడంతోనే ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం తెలుసుకున్న ఎమ్మిగనూరు డిఎస్పి, పోలీస్ అధికారులు సంఘటన స్థలానికి వచ్చి కారులో ఇరుక్కొని పోయిన మృతదేహాలను బయటికి తీసి ఉంచారు. గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలించారు. మరో కారులో ఉన్న ఇద్దరికీ తీవ్రగాయాలయ్యాయి. పొగ మంచు వల్ల క్రాస్ కావడంతో రెండు కర్లు ఢీ కొట్టి ఒకే కుటుంబానికి చెందిన ఐదు మంది మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి. అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, ఎమ్మెల్యే బివి నాగేశ్వర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకునే సంఘటన గురించి తెలుసుకున్నారు. అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ప్రమాదానికి కారణాలు ఇంకా తెలియ రాలేదని ఎమ్మినూరు తాలూకా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారని చెప్పారు.

***గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించండి***
***జిల్లా కలెక్టర్ సిరి, మంత్రి టీజీ భరత్ పరామర్శ..***

గాయపడిన ఇద్దరికీ మంచి వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ సిరి, మంత్రి టీజీ భరత్ వైద్యులకు ఆదేశించారు, ఈ ప్రమాదం జరిగిన మరో కారులో ఉన్న ఇద్దరికీ తీవ్రగాయాలు తగలడంతో వీరిని కర్నూలు ఆసుపత్రికి తరలించారు. కర్నూల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను కలెక్టర్ సిరి, మంత్రి టీజీ భరత్ ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. ఎలాంటి వైద్యం అందిస్తున్నారో వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తరఫున వారికి మంచి వైద్యం అందిస్తామని చెప్పారు.









నుజ్జు నుజ్జయిన కార్లు. మృతదేహాలను పరిశీలిస్తున్న అడిషన్ ఎస్పీ, ఎమ్మెల్యే బీవీ . కర్నూలు ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శిస్తున్న జిల్లా కలెక్టర్ సిరి, మంత్రి టీజీ భరత్


వంకెల పెద్ద పోలిరెడ్డిని సన్మానిస్తున్న వైకాపా నేతలు

# వంకెల పెద్ద పోలిరెడ్డికి ఘన సన్మానం

**బద్వేల్, నవంబర్ 29:**
వైకాపా రాష్ట్ర సమన్వయకర్తగా వంకెల పెద్ద పోలిరెడ్డిని నియమించిన సందర్భంగా బద్వేల్ మండలం వైస్ ఎంపిపి బుట్టి నరసింహ రెడ్డి, రాజుపాలెం పంచాయతీ సర్పంచ్ పోకల వెంకటసుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ పోకల రమణారెడ్డి, సీనియర్ నాయకులు బుట్టి చిదానందం రెడ్డి, సంధ్య రెడీమెడ్ షాప్ యజమాని దామోదర్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి , యారవ గణపతి రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, శ్రీనువాసురాజు మర్యాద పూర్వకంగా కలిసి అభినందించార. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, గజమాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ జడ్పీటీసీ వంకెల చిన్న పోలిరెడ్డి, పుట్టాయిపల్లి సర్పంచ్ వంకెల జయరామిరెడ్డి, మణ్యం రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫైలేరియా వ్యాధి నిర్ధారణకు ఇంటింటి సర్వే

## సబ్ యూనిట్ ఆఫీసర్ టి. నరసింహా రెడ్డి..

**బద్వేల్, నవంబర్ 29:**
ఫైలేరియా వ్యాధినిర్ధారణకు ఇంటింటికి సర్వే నిర్వహించినట్లు సబ్ యూనిట్ ఆఫీసర్ టి. నరసింహా రెడ్డి తెలిపారు. బద్వేల్, పోరుమామిళ్ల, సబ్‌యూనిట్ పరిధిలో ఫైలేరియావ్యాధిగ్రస్థులు ఉన్న గ్రామాల్లో నైట్‌బ్లడ్, రక్త నమూనాలను సేకరించారు. ఇందులో భాగంగా శనివారం బి. కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పాయలకుంట గ్రామ సచివాలయంలో ఫైలేరియా వ్యాధిగ్రస్థులను గుర్తించే కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటి సర్వే, లార్వా సర్వే, ఫీవర్ సర్వే చేయించారు. ఈ సందర్భంగా సబ్ యూనిట్ ఆఫీసర్, టి. నరసింహ మాట్లాడుతూ కీటక జనిత వ్యాధుల పట్ల, అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఫైలేరియా వ్యాధి క్యూలెక్సు ఆడ దోమ వల్ల వస్తుందని, క్యూలెక్సు దోమలు మురికి కాలువల్లో గుడ్లు పెట్టి పెరుగుతాయన్నారు. ఇంటి పరిసరాలు, ఇంటి ముందు డ్రైనేజీ కాలువలు శుభ్రంగా ఉంచుకోలన్నారు. ప్రతి శు క్రవారం, నిల్వ ఉన్న నీటిని ఇంటిలోని అన్ని పాత్రలు, ఎయిర్ కూలర్స్, ఫ్రీజ్‌లు, డ్రమ్ములు, బానలు, తొట్లలోని నీటిని పార బోసి, పాత్రలు అన్ని శుభ్రం చేసి తిరిగి నీటిని నింపుకోవాలన్నారు., నీటిని నింపుకున్న పాత్రలపై మూతలు అమర్చాలని, దోమల నియంత్రణను ప్రజలందరి భాగస్వామ్యంతోనే అదుపు చేయగలమన్నారు. ముందు జాగ్రత్త


ఇంటింటి సర్వేవ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

చర్యగా,దోమకాటుకు గురికాకుండా ప్రజలు అందరుకూడా దోమ తెరలు, వాడాలన్నారు. సచివాలయం పరిధిలో దోమలద్వారా వ్యాపించు, జ్వరాలు, మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికున్ గునియా, మెదడువాపు గురించి వివరించారు. గ్రామంలో ప్రజలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్, వి. జాన్ విలియం, జెఎన్ఎం చైతన్య కుమారి, ఎంఎల్‌హెచ్‌పి ప్రియదర్శిని, ఆశా రమాదేవి, పాయలకుంట గ్రామ సర్పంచ్, నరసింహులు,, గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.


పట్టుబడిన ద్విచక్ర వాహనాలను పరిశీలిస్తున్న సిఐ రమణారెడ్డి

# నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలు సీజ్

## *21 వాహనాలు పట్టివేత .. అర్బన్ సీఐ రమణారెడ్డి..*

**మైదుకూరు, నవంబర్ 29**
మైదుకూరు పరిధిలో నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న ద్విచక్ర వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. శనివారం తనిఖీలు నిర్వహించి 21 వాహనాలను అదుపులోకి తీసుకున్నట్లు సీఐ రమణా రెడ్డి తెలిపారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాలతో, మైదుకూరు డీఎస్పీ జి. రాజేంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో మైదుకూరు అర్బన్ పోలీసులు ఆకస్మిక దాడులు చేసి సరైన నెంబర్ ప్లేట్ లేని 21 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోన్నామన్నారు. వాటిని పోలీస్ స్టేషన్ వద్ద ఉంచి, వాహనదారులందరికీ ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించి, సరైన నెంబర్ ప్లేట్లు లేకుండా తిరగరాదని అలా తిరిగిన యెడల నేరం అవుతుందని, విధిగా హెల్మెట్ ధరించాలని తెలియజేశారు. అలాగే సరైన నంబర్ ప్లేట్ అమర్చిన తరువాత మాత్రమే ద్విచక వాహనాలు అప్పగించడమైందని సిఐ రమణా రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ సుబ్బారావు, సిబ్బంది పాల్గొన్నారు.

# తక్కువ ఖర్చుతో వరి పంటలో అధిక దిగుబడులు

## రిలయన్స్ ఫౌండేషన్ సలహాలు..

**దువ్వూరు, నవంబర్ 29:**
మండల పరిధిలోని సంగటి తిమ్మయ్యపల్లె గ్రామానికి చెందిన సిద్దయ్య అనే రైతు ,గత పది సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తు జీవనం సాగిస్తున్నారు . మాది పూర్తిగా వ్యవసాయాధారిత కుటుంబం. నాకు ఇద్దరు సంతానము, వారు చదువుకుంటున్నారు, మాకు పొలం మీద వచ్చే ఆదాయమే మా కుటుంబానికి జీవనాధారం. చిన్నప్పటి నుండి పెద్దలు ఎలా వ్యవసాయం చేసేవారో, అలాగే నేను కూడా వ్యవసాయం చేసే వాడిని . ఈ సంవత్సరం నేను రిలయన్స్ ఫౌండేషన్ వారి సూచనల మేరకు ఈ సంవత్సరం 2 ఎకరా వరి సాగు చేశాను గతంలో అధిక పెట్టుబడి పెట్టడం సరైన అవగాహన లేక పోవడం వలన సమయానికి సరైన మందులు పిచికారి చేయక, వచ్చిన తెగుళ్లు గుర్తించక నష్టం వచ్చేది. ఈ సంవత్సరం కూడా ప్రతి ఏటా లాగానే 2 ఎకరాల్లో వరి వేశాను , నా లాగే మా గ్రామంలో కొందరు రైతులు వరి పండించారు. కానీ వారి కంటే నాకు 10 బస్తాలు అధికంగా దిగుబడి వచ్చింది . దీనికి కారణం నేను మొదటి నుండి రిలయన్స్ ఫౌండేషన్ వారి సూచనలను పాటించడం. ఈ సంవత్సరం కూడా నేను మా గ్రామంలో వారు ఏర్పాటు చేసిన ఆడియో కాన్ఫరెన్స్ ప్రోగ్రాంలో శాస్త్రవేత్త వారు తెలిపిన సమాచారం మేరకు పాటించి మంచి పొందగలిగాను . ఈ సంవత్సరం రిలయన్స్ ఫౌండేషన్ వారి సలహాలు పాటించడం వలన నాకు 10 బస్తాలు దిగుబడి పెరగడంతో పాటు 5000/- రూ వరకు ఖర్చు తగ్గింది, అలాగే మాకు పంట అయ్యేవరకు వరి పంట గురించి వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేసి వరి పంటను కాపాడుకొనేటట్లు చేసి మంచి దిగుబడి పండించేందుకు మాకు సహాయంగా రిలయన్స్ ఫౌండేషన్ అండగా ఉన్నారు. దిగుబడి లో 15,000 రూపాయల వరకు నేను పొందగలగినాను. మునుముందు ఈ ఫౌండేషన్ మండలంలో అన్ని గ్రామాల్లో రైతులకు సూచనలు సలహాలు ఇచ్చి రైతులకు అధిక దిగుబడి ఆదాయం పొందేందుకు కృషి చేయాలని తెలిపారు. మా గ్రామంలో మాకు మంచి సలహాలను ఏర్పాటు చేసిన రిలయన్స్ ఫౌండేషన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని రైతు తెలిపారు.


దిగుబడి పొందిన వరి పంటలో రైతు సిద్దయ్య

# 21 కొత్త బిఎస్ఎన్ఎల్ టవర్ల ఏర్పాటుకు ప్రతిపాదన


## టెలికాం, రెవెన్యూ అధికారులతో సమావేశం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ..

**ఉదయగిరి(వింజమూరు), నవంబర్ 29 :**
వింజమూరు మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ అధ్యక్షతన స్థానిక టెలికం అడ్వైజరీ మెంబర్ తాటికొండ అనూష ఆధ్వర్యంలో బిఎస్ఎన్ఎల్ ఉన్నతాధికారులు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల ఎమ్మార్వోలతో సమగ్ర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఉదయగిరి నియోజకవర్గంలో మొబైల్ నెట్‌వర్క్ సమస్యలపై ప్రత్యేకించి సిగ్నల్ అందని గ్రామాలపై విస్తృతంగా చర్చ నిర్వహించారు. సెంట్రల్ గవర్నమెంట్ ప్రత్యేక పథకం కింద బిఎస్ఎన్ఎల్ సంస్థ ఇటీవల చేసిన సర్వేలో మొత్తం 21 గ్రామాలలో కొత్త సెల్ టవర్‌లు నిర్మించాల్సిన అవసరం ఉన్నట్లు గుర్తించారు. ఈ వివరాలను బిఎస్ఎన్ఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్, కావలి డి.ఇ ఎస్‌వి.సాయికుమార్ డి.ఇ.సి.ఎం. సి. భాస్కర్, డి.ఇ ప్లానింగ్ కె..రమేశ్ సమావేశం నిర్వహించారు.

21 టవర్‌ల నిర్మాణానికి అవసరమైన భూమి కేటాయింపు సర్టిఫికేట్‌లు సంబంధిత రెవెన్యూ శాఖ అధికారుల ఆమోదాలు త్వరగా అందించేలా సహకరించాలని వారు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఇంకా సిగ్నల్ సమస్యలు


శాసనసభ్యులు కాకర్ల సురేష్‌ని సన్మానిస్తున్న అధికారులు

కొనసాగుతున్న సుమారు 20 గ్రామాలకు అదనంగా కొత్త టవర్‌లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నట్లు ప్రతిపాదనలు వచ్చినట్టు తెలిపారు.ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి, టవర్‌ల కోసం అవసరమైన అనుమతులు త్వరితగతిన వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.బిఎస్ఎన్ఎల్ కి అవసరమైన భూమి మంజూరు సర్టిఫికేట్‌లు వెంటనే జారీ చేయాలని సంబంధిత రెవెన్యూ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఉదయగిరి ప్రజలకు మెరుగైన మొబైల్ కనెక్టివిటీ అందించడమే ఈ సమావేశము యొక్క ప్రధాన ఉద్దేశమని చెప్పారు. సమావేశంలో అన్ని మండలాల ఎమ్మార్వోలు, అధికారులు, ప్రజాప్రతినిధులు మండల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.


బిఎస్ఎన్ఎల్ టవర్ల ఏర్పాటుపై అధికారులతో చర్చిస్తున్న శాసనసభ్యులు కాకర్ల సురేష్


ఉపాధ్యాయులకు పోటీలు నిర్వహించిన దృశ్యం

# ఉపాధ్యాయులకు ఆటవిడుపు పోటీలు

**రామకుప్పం, నవంబర్ 29:**
ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం ఆటవిడుపు పోటీలు నిర్వహించింది. శనివారం మండలంలోని వివిధ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు మండల శివార్లలో అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పురుష ఉపాధ్యాయులకు క్రికెట్, మహిళ ఉపాధ్యాయులకు త్రో బాల్ పోటీలు నిర్వహించారు. క్రీడలు పిల్లలకే కాకుండా ఉపాధ్యాయులకు కూడా ఆట పోటీలు నిర్వహించడం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో హర్షించదగ్గ విషయమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 నారాయణ, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


రవి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న టిడిపి నేతలు

# టిడిపి యువ నేత జన్మదిన వేడుకలు

**రామకుప్పం, నవంబర్ 29:**
మండల టిడిపి యువ నేత, క్లస్టర్ ఇంచార్జ్ రవి రెడ్డి జన్మదిన వేడుకలు టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. శనివారం నేత స్వగ్రూహంలో శాలువాలు కప్పి, పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల మాజీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి,యునిట్ ఇంచార్జీ మునిరెడ్డి, పంచాయతీ అధ్యక్షుడు శ్రీనాథ్ రెడ్డి, రెస్కో డైరెక్టర్ సతీష్, చంద్రశేఖర్ రెడ్డి, హరి తదితరులు పాల్గొన్నారు.

# ననియాలకు కుంకి ఏనుగుల తరలింపు

**రామకుప్పం, నవంబర్ 29:**
మండలంలోని ననియాల ఏనుగుల షెడ్డు కు కుంకి ఏనుగులు అటవీ అధికారులు తరలించారు. శనివారం కుప్పం మండలం నడుమూరు గ్రామం నుంచి జయంత్, వినాయక్ ట్రైనీ ఏనుగులులను టెంపోలో మావిటీల సహాయంతో తరలించారు. గత వారం ముందర కుప్పం అటవీ పరిసర ప్రాంతాల్లో మదపుటేనుగులు పంటలపై సంచరిచ్చాయి. కుంకి ఏనుగులు సహాయం లేకపోవడంతో గతంలో ఉన్న ననియాల ఏనుగుల షెడ్డు కు అటవీ అధికారులు తరలించారు. రామకుప్పం మండలంలో మదపుటేనుగులు సంచరిస్తే కుంకి ఏనుగులు జయంత్, వినాయకులను సహాయం తీసుకుంటామని అటవీ అధికారులు తెలిపారు.



కుంకీ ఏనుగులను ననియాలకు తలిస్తున్న దృశ్యం

# నాగిరెడ్డిపాలెంలో రైతన్న మీకోసం కార్యక్రమం

## ఎమ్మెల్యే కాకర్ల సురేష్..

**ఉదయగిరి(కలిగిరి), నవంబర్ 29:**
కలిగిరి మండలం నాగిరెడ్డిపాలెం గ్రామంలో నిర్వహించిన రైతన్న మీకోసం స్థానిక మండల కన్వీనర్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.గ్రామంలోని ప్రతి ఇంటిని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సందర్శించి రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలును గమనించేందుకు ప్రతి రైతు కుటుంబంతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు,అవసరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలలోని ఒకటైన అన్నదాత సుఖీభవ పథకం కింద రెండో విడతగా 7 వేల రూపాయల ఆర్థిక సహాయం రైతుల ఖాతాలలో జమయ్యిందా? లేదా? అన్న విషయంపై ఎమ్మెల్యే కాకర్ల సురేష్ స్వయంగా ప్రతి ఇంటికి వెళ్లి రైతులను ప్రశ్నిస్తూ వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా గ్రామంలోని అందరూ రైతన్నలు ఏకగ్రీవంగా స్పందిస్తూ తమకు అన్నదాత సుఖీభవ మొత్తం సమయానికి అందిందని, అందిన నిధులు వ్యవసాయ పనుల్లో కొంతమేర ఆర్థిక భరోసాగా నిలిచాయని తెలిపారు. పంట సాగు కోసం అవసరమైన విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ ఖర్చులకు ఈ సాయం ఎంతో ఉపయోగపడినదని వారు హర్షం


కరపత్రాలు అందిస్తున్న శాసనసభ్యులు కాకర్ల సురేష్

వ్యక్తం చేశారు.రైతుల సమస్యలను శ్రద్ధగా విని అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకునేందుకు అధికారులకు సూచిస్తామని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హామీ ఇచ్చారు. రైతుకు అండగా నిలబడటం తనకు ఎల్లప్పుడూ ప్రాధాన్యతేనని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


రైతన్న మీ కోసం కార్యక్రమంలో ప్రచారం చేస్తున్న కరపత్రాలు అందిస్తున్న శాసనసభ్యులు కాకర్ల సురేష్, నాయకులు

# నాయకులు,కార్యకర్తలతో ఎమ్మెల్యే కందికుంట సమీక్ష

**కదిరి, నవంబర్ 29:**
కదిరి పట్టణంలోని ఆర్ అండ్ బి వసతి గృహంలో నల్లచెరువు, గాండ్లపెంట, ఎన్.పి.కుంట మండల నాయకులతో కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. పార్టీ కార్యక్రమాలపై ప్రజలలో విస్తృతంగా తీసుకోపోవాలని , పంచాయతీ వారిగా,గ్రామాల వారిగా,మండల నాయకులు అందరినీ కలుపుకొని విబేధాలు పక్కన బెట్టి కలుపుకొని ముందుకు వెళ్ళాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు.



# గిరిజనుల సమస్యలపై కలెక్టర్‌కు వినతి

**పుట్టపర్తి, నవంబర్ 29:**
గిరిజనుల సమస్యలపై శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్‌ని గిరిజన విద్యార్థి సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ నాయక్, జిల్లా అధ్యక్షులు బాలు నాయక్, జిల్లా ఇంచార్జ్ శివ నాయక్ పాల్గొన్నారు.


ఆనంద్ రాజ్, వన్నారెడ్డిని సత్కరిస్తున్న మాల్యం గ్రామ ప్రజలు, టిడిపి నాయకులు

# ఆనంద్ రాజ్, వన్నారెడ్డికి సన్మానం

## మాల్యం టిడిపి నాయకులు ..

**కనేకల్, నవంబర్ 29:**
ఇటీవలే రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ డెవలప్‌మెంట్ డైరెక్టర్‌గా ఎన్నికైన ఆనంద్ రాజ్, నూతన మండల టిడిపి కన్వీనర్‌గా ఎన్నికైన వన్నారెడ్డిని మండల పరిధిలోని మాల్యం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు శనివారం ఘనంగా సత్కరించారు. రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా వీరిని సత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టపడి పని చేసే వారికి ప్రభుత్వం గుర్తించి ఉన్నత పదవులు ఇచ్చినందుకు గర్వంగా ఉందని ప్రభుత్వం మాపైన ఉంచిన నమ్మకానికి విశ్వాసంతో కష్టపడి పనిచేసి పార్టీని బలోపేతం చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం 18 నెలల కాలంలో అనేక ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని వాటిని అమలు చేస్తుందని అన్నారు. కష్టానికి తగ్గ ఫలితం గుర్తించి పదవులు ఇచ్చిన టిడిపి ప్రభుత్వానికి ఎల్లవేళలా విశ్వాసంగా ఉంటామన్నారు.నిండు మనసుతో సత్కారం అందించిన మాల్యం టిడిపి నాయకులు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పర ప్రభాకర్, శరభన్న గౌడ్,అశోక్ కుమార్ గౌడ్,సురేష్, హరి,సర్మస్,కృష్ణ,బాలచంద్ర,మాజీ మండల కన్వీనర్ లాలెప్ప, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# జీవనాలయంలో జేసీ ప్రభాకర్ రెడ్డి ఘనంగా పెళ్లిరోజు వేడుకలు

**తాడిపత్రి నవంబర్ 29:**
తాడపత్రి మండలం ఆవుల తిప్పాయపల్లె గ్రామం నందు గల బుద్ధి మాధ్యం నిలయమైన జీవనాలయం నందు శనివారం తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సహ ధర్మచారిని జేసీ ఉమమ్మల పెళ్లిరోజు పునస్కరించుకొని తాడిపత్రి మున్సిపాలిటీ కౌన్సిలర్స్ అధ్వర్యంలో జీవనాలయంలో భోజనాలు ఏర్పాటు చేశారు. మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి, ఉమమ్మ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలుపుతూ కౌన్సిల్ సభ్యులు కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జీవనాలయం వారు ప్రత్యేక ప్రార్ధనలు చేసినారు, ఈ వేడుకల్లో కౌన్సిల్ సభ్యులైన గ్రీన్ గ్రిడ్ యజమాని కొత్తపల్లి మల్లికార్జున, జేసీ ప్రభాకర్ రెడ్డి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా జీవనాలయం నందు సోలార్ సిస్టం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. సోలార్ సిస్టం ఏర్పాటు చేయడం వల్ల బుద్ధి మద్యం ఉన్నవారు విద్యుత్ లేనప్పుడు అవస్థలు పడకుండా ఉండడానికి సోలార్ సిస్టం ఏర్పాటు చేయడం చాలా మంచిదని తెలిపారు ఆలూరు గ్రామస్తులైన సూర తిరుపాలు రెడ్డి తన వంతు సాహాయం చేస్తానని తెలిపారు. జీవనాలయం వారు జేసీ ప్రభాకర్ రెడ్డి దంపతులకు తాడిపత్రి మున్సిపల్ కౌన్సిల్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్ పర్సన్ తలారి అరుణ, కౌన్సిల్ సభ్యులు జింకా లక్ష్మీదేవి, రసూల్ బి, రాగేజ్యోతి, రమాదేవి, విజయ్ కుమార్, కొత్తపల్లి మల్లికార్జున, పార్టీ నాయకులు పాల్గొన్నారు


కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు


అన్నదానం చేస్తున్న మహిళా కౌన్సిల్ సభ్యులు

# ఎస్సీ,ఎస్టీ చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

**ఘనంగా పౌర హక్కుల దినోత్సవం.. తహసిల్దార్ అనిల్ కుమార్, ఎస్ఐ శివ..**

**బెళుగుప్ప, నవంబర్ 29 :**
ఎస్సీ, ఎస్టి చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ఆ చట్టాలను దుర్వినియోగం చేయరాదని తహసిల్దార్ అనిల్ కుమార్, ఎస్సై శివ పేర్కొన్నారు. శనివారం బెళుగుప్ప ఎస్సీ కాలనీలో అధికారులు పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తహసిల్దార్ అనిల్ కుమార్, ఎస్సై శివ మాట్లాడుతూ గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ వ్యక్తుల హక్కులను కాపాడటానికి, వివక్షను నిరోధించడానికి, ఈ చట్టాలను చేసినప్పటికీ దుర్వినియోగం చేయకుండా నిరోధించడం కూడా ముఖ్యమన్నారు. ఎస్సీ ఎస్టీల (అట్రాసిటీల నిరోధక చట్టం) 1989 షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలపై జరిగే దారుణాలను నిరోధించడానికి వారి హక్కులను రక్షించడానికి ఈ చట్టం రూపొందించబడిందన్నారు. ఎవరైనా అన్యాయానికి గురైతే పోలీసులను ఆశ్రయిస్తే, వారు న్యాయం చేస్తారన్నారు. గ్రామాల్లో వెట్టి చాకిరి, బాల కార్మికులను వేధిస్తుంటే, బాల్య వివాహాలను చేస్తుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రామాల్లో కక్షలకు ఘర్షణలకు పాల్పడకుండా ఉండాలన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిల్ కుమార్, యస్ఐ శివ, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఇన్చార్జి ఓఆర్డి గోపాల్, ఏఎన్ఎం, అంగన్వాడి కార్యకర్త, గ్రామస్తులు పాల్గొన్నారు.



పౌరహక్కుల దినోత్సవంలో మాట్లాడుతున్న తహసీల్దార్ అనిల్ కుమార్


సమావేశంలో పాల్గొన్న తహసీల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎస్ఐ శివ

# గేట్స్ పాలిటెక్నిక్ విద్యార్థులకు ఐబీఎం స్కిల్స్ బిల్డ్ క్లౌడ్ శిక్షణ

**గుత్తి, నవంబర్ 29:**
పట్టణ శివారులోని గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ విభాగం ఆధ్వర్యంలో చివరి సంవత్సరం పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం "ఐబీఎం స్కిల్స్‌బిల్డ్ ఆన్ క్లౌడ్" అనే నాలుగు రోజుల ట్రైనింగ్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఐబీఎం స్కిల్స్‌బిల్డ్ మరియు ఐసిటి అకాడమీ సహకారంతో నిర్వహించబడింది. ఇది విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం మరియు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు క్లౌడ్ కంప్యూటింగ్‌పై ప్రాయోగిక జ్ఞానం మరియు అవగాహన పొందారు. ఐసిటి అకాడమీ మరియు ఐబీఎం స్కిల్స్‌బిల్డ్ ఇనిషియేటివ్ నుండి నిపుణులైన ట్రైనర్లు శిక్షణ ఇచ్చారు. ఈ ట్రైనింగ్ పరిశ్రమలో ప్రస్తుత ధోరణులకు అనుగుణంగా మరియు ఉద్యోగ అవకాశాల పెంపుకై అవసరమైన ప్రాక్టికల్ నైపుణ్యాలపై కేంద్రీకరించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ఐసిటి అకాడమీ జిల్లా అధికారి ప్రవీణ్, కళాశాల ఎండి రఘునాథ్ రెడ్డి,డైరెక్టర్ శ్రీ వాణి, ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, ఏవో ఇంతియాజ్ బాషా,పాలిటెక్నిక్ కాలేజ్ ప్రిన్సిపాల్ శివా రెడ్డి, ప్లేస్‌మెంట్ అధికారి తన్వీర్ తదితరులు పాల్గొన్నారు.



పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులతో కళాశాల యాజమాన్యం, శిక్షణ సిబ్బంది

# ఐదేళ్లలో ఒక్క కిలోమీటర్ రోడ్డు వేయలేని అసమర్థుడు ప్రకాష్ రెడ్డి

**మొక్కజొన్న, అరటి రైతులకు 2 రోజుల్లో మంచి ప్రకటన ఉంటుంది.. గ్రామంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం.. రైతన్న మీకోసం కార్యక్రమం.. వాల్మీకి మహర్షి విగ్రహానికి లక్ష రూపాయలు విరాళం పి.కొత్తపల్లి పర్యటనలో ఎమ్మెల్యే పరిటాల సునీత..**

**ఆత్మకూరు, నవంబర్ 29:**
ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక గ్రామంలో కూడా కిలో మీటర్ రోడ్డు వేయలేని అసమర్ధుడు ప్రకాష్ రెడ్డి అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆత్మకూరు మండలం పి.కొత్తపల్లి గ్రామంలో శనివారం జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం, రైతన్నా-మీ కోసం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. మెయిన్ రోడ్డు నుంచి పి.కొత్తపల్లి గ్రామానికి కోటి రూపాయలతో నిర్మించిన బీటీ రోడ్డును, 25లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ఎం ఎల్ ఏ ప్రారంభించారు. ఆర్డిటి సంస్థ, గ్రామ పంచాయతీకి సంబంధించిన రూ.5.40లక్షల నిధులతో నిర్మించిన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. అనంతరం రైతన్నా-మీకోసం కార్యక్రమంలో పాల్గొని కంది, చీనీ పంటలను పరిశీలించారు. అన్నదాత సుఖీభవ పథకంపై ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నారాయణస్వామి అను రైతు 8 ఎకరాల్లో సాగు చేసిన కంది పంట, పరంధామ 5 ఎకరాల్లో సాగు చేసిన చీనీ చెట్లను ఆమె పరిశీలించారు. అయితే రెండు పంటల దిగుబడి ఆశాజనకంగా లేదని రైతులు వాపోయారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా దిగుబడిపై ప్రభావం చూపుతోందన్నారు. వ్యవసాయశాఖ అధికారులతో మాట్లాడి తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆదేశించారు. ఆ తర్వాత నిర్వహించిన కార్యక్రమంలో కొత్తపల్లిలోని బీసీ కాలనీ వాసులు వాల్మీకి మహర్షి విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని చెప్పగానే ఎమ్మెల్యే సునీత వెంటనే స్పందించి లక్ష రూపాయలు విరాళం ప్రకటించి అందజేశారు. ఆత్మకూరు మండలంలోని ఇమామ్, మౌజన్ లకు గౌరవ వేతనం విడుదల చేసినందుకు ముస్లిం సోదరులు ఎమ్మెల్యే సునీతకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తుల తరఫున పరిటాల కుటుంబానికి, టీడీపీకి రుణపడి ఉంటామన్నారు. గ్రామంలో కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని ప్రజలు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. గ్రామంలో రైతులకు 50 శాతం సబ్సిడీతో జిప్సం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గ్రామంలో రోడ్లు వేయాలని ఆ రోజు తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయగా ఆ గ్రామాలన్నీ తెలుగుదేశం పార్టీకి కంచుకోటలుగా ఉన్న గ్రామాలని అలాంటి గ్రామాలకు మేమేందుకు మీకు నిధులిస్తామని చెప్పారన్నారు. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ హయాంలో మంత్రిగా ఉన్న సమయంలో జపనీస్ టెక్నాలజీతో అనంతపురం కళ్యాణదుర్గం ప్రధాన రహదారి నుంచి గ్రామం వరకు 1కిలోమీటర్ బిటి రోడ్డు, కల్వర్ట్స్ నిర్మాణానికి కోటి రూపాయలు నిధులు విడుదల చేసినట్టు చెప్పారు. కొన్ని రోజులకే అధికారం మారడంతో ఆ పనులు ఆగిపోయాయన్నారు. ప్రకాష్ రెడ్డి ఎం ఎల్ ఏ గా ఉన్న హయాంలో ఈ కిలోమీటర్ రోడ్డు పని కూడా పూర్తి చేయలేదన్నారు. తిరిగి తాను ఎమ్మెల్యే అయిన తర్వాత రోడ్డు పూర్తి చేసినట్టు చెప్పారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఈ ఒక్క గ్రామంలోనే 165 మంది రైతులకి రు. 16లక్షల 50వేలు అందజేసినట్టు చెప్పారు. రైతులకు వ్యవసాయంలో ఎలాంటి సమస్యలు ఉన్నా వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సలహాలు, సూచనలు తీసుకోవాలన్నారు. అరటి పంటకు ప్రస్తుతం ధరలు లేవని రైతులు ఆందోళన చెందుతున్నారని దయచేసి పంటను అలాగే వదిలేయవద్దన్నారు. ఇదివరకే ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామని మొక్కజొన్న, అరటి రైతులకు రెండు మూడు రోజుల్లో ఒ?క మంచి ప్రకటన ఉంటుందన్నారు. ప్రస్తుతం అరటికి ధర లేదని అంతా టమోటా పంటనో, మరొక పంటనో అంతా ఒకే పంట వేస్తున్నారని అలా వేయవద్దన్నారు. వ్యవసాయశాఖ అధికారులు కూడా రైతులకు ఎప్పుడు ఏ పంట వేయాలి దిగుబడులు వచ్చే సమయానికి ధరలు ఎలా ఉంటాయన్నది అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.


పి కొత్తపల్లిలో తారురోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే పరిటాల సునీత


రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పరిటాల సునీత



చీనీచెట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత. కందిపంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

# రైతన్న మీకోసం కార్యక్రమం అద్భుత సంతృప్తినిచ్చింది

**టిడిపి నేతలు..**

**కనేకల్, నవంబర్ 29:**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమం అద్భుత సంతృప్తినిచ్చిందని ఉప్పర సంఘ డెవలప్మెంట్ అండ్ కార్పొరేషన్ చైర్మన్ ఆనంద్ రాజ్, మండల టిడిపి కన్వీనర్ వన్నారెడ్డి అన్నారు. మండల పరిధిలోని మాల్యం గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం చివరి రోజు కావడంతో అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమం గురించి రైతులకు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతన్న మీకోసం కార్యక్రమం చాలా అద్భుతమైన సంతృప్తినిచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అద్భుతమైన కార్యక్రమానికి గ్రామాలలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని,గ్రామాలలో పూర్తిగా కూటమి ప్రభుత్వానికి ప్రజలు సహకరిస్తుందన్నారు. మాట తప్పడం మడమ తిప్పడం మా వంశంలో లేదు అనే జగన్మోహన్ రెడ్డి గత ఎన్నికల ముందు ఇచ్చిన ఎన్నో హామీలను తుంగలు తొక్కి తప్పరన్నారు. అయితే చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన తుంగలు తొక్కి ప్రతి హామీని రాష్ట్ర పరిస్థితి ఆందోళనకరంగా ఉన్న అన్ని పథకాలు అమలు చేస్తుందన్నారు. ఈసారి ప్రజలు గతంలో చేసిన తప్పును మరో మారు చేయకుండా చాలా తెలివైన నిర్ణయం తీసుకుని చంద్రబాబును ఎన్నుకోవడం వల్ల రాష్ట్రాన్ని పునాదుల నుంచి ప్రతి నాయకుడు బలోపేతం చేసి రాష్ట్రాన్ని ముందుకు దూసుకుపోయేలా చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్రం వైపు ఏ దుర్మార్గుల చెడు నీడ పడకుండా ఆచితూచి అద్భుతంగా రాష్ట్రాన్ని పునర్ నిర్మిస్తూ ముందుకు తీసుకు వెళ్తున్నారు. దీనికి ప్రజలందరూ సహకరించాలని అదేవిధంగా పాలకులు సైతం ప్రజలకు సహకరిస్తామని తెలిపారు. రైతుల కోసం ఎన్నో అద్భుత కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం చేపడుతుంటే వైఎస్ఆర్సిపి ప్రభుత్వం బురద జల్లే కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో 11 సీట్లు కూడా రావని అన్నారు. రైతుల కోసం అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కింద ఇప్పటికే రైతుల ఖాతాల్లోకి 14వేల రూపాయలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జమ చేశాయన్నారు. గతంలో రైతులకు చంద్రబాబు నాయుడు ఇస్తున్న 90% డ్రిప్ ఇరిగేషన్ పై సబ్సిడీలు జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత రైతులకు ఇవ్వలేదని దాన్ని మరలా చంద్రబాబే 90% సబ్సిడీతో ప్రజలకు డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను అందిస్తున్నారు. ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలును కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని ప్రభుత్వమే తీసుకుని రైతులకు సరైన సమయంలో డబ్బులను ఖాతాల్లో వేసిందన్నారు. దేశవ్యాప్తంగా ఎరువులు కొరత ఏర్పడితే మన రాష్ట్రంలో మన నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు చేరువతో ఎరువులు కొరత లేకుండా యూరియాను ప్రతి రైతుకు అందించిది కూటమి ప్రభుత్వమే అన్నారు. మామిడి రైతులకు గిట్టుబాటు ధర కింద సహాయాన్ని సైతం పెంచిందన్నారు. తుఫాన్ల వల్ల రైతులు పొలాలు అనేక నష్టాలకు గురి కాకుండా ముందుచూపుతో అధిక నష్టం జరగకుండా చూశారన్నారు. అద్భుతమైన కార్యక్రమాలు రైతుల కోసం చేస్తుంటే దాన్ని సహించలేని వైసిపి నాయకులు విషప్రచారాలు చేస్తూ ప్రజల తప్పుదోవ పట్టిస్తున్నారు అయితే ప్రజలు చాలా విజ్ఞులన్నీ వారి మాటలు నమ్మరన్నారు. ఈకార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ లాలెప్ప,సుదర్శన్, హనుమాపురం సర్పంచ్ బాబు,బాయినేని నవీన్ చౌదరి,వెంకటేష్ చౌదరి, శరభన్న గౌడ్, అశోక్ కుమార్ గౌడ్,ఉప్పర ప్రభాకర్,మాల్యం హరి,నరేష్ శర్మాస్,బాలచంద్ర తదితరులు పాల్గొన్నారు.


మాల్యం గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు


విద్యార్థులతో మాట్లాడుతున్న రాష్ట్ర నాయకులు మోహన్ నాయక్

# ప్రభుత్వ గిరిజన గురుకులాల్లో సమస్యలు పరిష్కరించాలి

**గుత్తి, నవంబర్ 29:**
గుత్తి మండల పరిధిలోని గొల్లల దొడ్డి గ్రామం సేవాలాల్ ప్రభుత్వ గిరిజన గురుకుల బాలుర పాఠశాలల్లో హరితదివ్యాంగులసేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు, బి. మోహన్ నాయక్ విద్యార్థులతో కలిసి సమావేశం నిర్వహించారు బి. మోహన్ నామక్ మాట్లాడుతూ గిరిజన గురుకులాల్లో న్యాణమైన భోజనం ఇవ్వండం, లేదని శుభ్రత మెను ప్రకారం ఇవ్వడం లేదని శుభ్రత లేదు ఎలుకలు, పందులు డైనింగ్ హాల్ ల్లో కి వస్తున్నాయి వార్డెన్, ప్రిన్సిపాల్ సరిగ్గా లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు కూటమి ప్రభుత్వం గిరిజనులపై చిన్న చూపు చూస్తున్నారు పెనుగొండ, గోరంట్ల గిరిజన గురుకుల పాఠశాల హాస్టల్లో విద్యార్థులకు విద్యార్థి న్యాణమైన భోజనం ఇవ్వడం లేదని గిరిజన, ఎమ్మెల్యే మరియు ఎంపీలు, ఉన్న కూడా మంత్రి ఉన్నా బాధ్యత తీసుకోవడం లేదని కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా గిరిజన విద్యార్థుల పైన దయవుంచి న్యాయం చేయాలని లేని పక్షంలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఎమ్మెల్యేల ఎంపీల, ఇళ్ళు ను ముట్టడిస్తామని హెచ్చరించారు ఈకార్యక్రమంలో రమణ రామకృష్ణ భాస్కర్ గోపి అశోక్ ధరణి కుమార్ అంజి బాలాజి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# తగ్గుపర్తిలో గ్రీన్ డస్ట్ బిన్, బ్లూ బ్యాగ్స్ పంపిణీ

**సుజ్‌లాన్ ఫౌండేషన్.. సాహస్ సంస్థ సౌజన్యం..**

**బెళుగుప్ప, నవంబర్ 29:**
బెళుగుప్ప మండలం పరిధిలోని తగ్గుపర్తి గ్రామంలో శుక్రవారం సుజ్‌లాన్ ఫౌండేషన్ మద్దతుతో, సాహస్ సంస్థ అమలు చేస్తున్న బెళుగుప్ప ప్రగతి పథం ప్రాజెక్ట్‌లో భాగంగా గ్రీన్ డస్ట్ బిన్, బ్లూ బ్యాగ్స్ పంపిణీ చేశారు. ముఖ్య అతిథి గా సుజలాన్ సి.ఎస్.ఆర్, హెడ్ రామకృష్ణ, గ్రామం సర్పంచ్ మౌనిక, సింగల్ విండో మాజీ అధ్యక్షులు వెంకట్ నాయుడు, సాహస్ ప్రాజెక్ట్ మేనేజర్ నాగేష్, ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ అమరేష్, సూపర్వైజర్ ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డోర్ టు డోర్ ద్వారా ప్రజలకు ఇంటి వద్ద వ్యర్థాల వర్గీకరణ (తడి మరియు పొడి) ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి, వ్యర్థాలను పంచాయతీ వాహనానికి అప్పగించాలి అని సూచించారు. తడి మరియు పొడి వ్యర్థాలను విడిగా సేకరించడం వల్ల తడి వ్యర్థాలు కంపోస్టింగ్ ద్వారా ఎరువుగా ఉపయోగపడతాయని,పొడి వ్యర్థాలు రీసైక్లింగ్ ద్వారా పునర్వినియోగం చేయవచ్చని వివరించారు.అలాగే మిశ్రమ వ్యర్థాలను ఇవ్వడం వల్ల రోడ్డు పక్కన చెత్త కుప్పలు ఏర్పడి దుర్వాసన వస్తుందన్నారు.దీంతో దోమలు, ఈగలు, ఎలుకలు వంటి కిటకాలు పెరిగి సంక్రమణ వ్యాధులు వ్యాపిస్తాయన్నారు. పర్యావరణ కాలుష్యం, భూగర్భజల కలుషితం వంటి సమస్యలు తలెత్తుతాయని వివరించారు. ఇంటీ, ఇంటీకి గ్రీన్ డస్టబిన్స్, బ్లూ బ్యాగ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సుజలం సిఎస్ఆర్ హెడ్ రామకృష్ణ, గ్రామ సర్పంచ్ మౌనిక, మాజీ సింగల్ విండో అధ్యక్షులు వెంకట నాయుడు, సాహస్ ప్రాజెక్ట మేనేజర్ నాగేష్, ప్రాజెక్ట కోఆర్డినేటర్ అమరేష్,సూపర్వైజర్ ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి శంకర్, పరమేశ్, ఏఎన్ఎం, ఆశావర్కర్, గ్రామస్తులు పాల్గొన్నారు..


ప్రజలకు డిస్టబెన్స్, బ్లూ బ్యాగ్స్ అందిస్తున్న మాజీ సింగిల్ విండో అధ్యక్షులు వెంకట నాయుడు, పంచాయతీ కార్యదర్శులు వర్ల శంకర్


తగ్గుపర్తిలో సుజిలాన్, సాహస్ ఆధ్వర్యంలో డస్ట్ బిన్స్, నీలి సంచులపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కంపెనీ ప్రతినిధులు, అధికారులు



## ఆరుమాసాల పాటు రెబల్ ఈవెంట్లకు దూరం

ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో రానున్న మోస్ట్-అవైటెడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చిత్రం 'స్పిరిట్' గురించి ఒక ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం టాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఇటీవల మొదలవ్వగా, దర్శకుడు సందీప్ వంగా ప్రభాస్ లుక్ విషయంలో అత్యంత గోప్యత పాటిస్తున్నట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం 'స్పిరిట్' సినిమాలోని ప్రభాస్ పాత్ర లుక్‌ను అభిమానులకు సర్‌ప్రైజ్‌గా ఉంచాలని సందీప్ వంగా గట్టిగా నిర్ణయించుకున్నారు. అందుకే, ఈ లుక్ లీక్ అవ్వకుండా ఉండేందుకు, రాబోయే ఆరు నెలల పాటు ప్రభాస్‌ని పబ్లిక్ ఈవెంట్స్‌కు దూరంగా ఉండాలని కోరినట్లు సమాచారం. పబ్లిక్ ఈవెంట్లు, ఎయిర్‌పోర్ట్‌లలో ప్రభాస్ కనిపిస్తే, ఆయన లుక్‌ను అభిమానులు లేదా మీడియా ఫొటోలు తీసే అవకాశం ఉంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, కొన్ని నెలల పాటు ఎలాంటి ప్రచార కార్యకలాపాలు లేదా బహిరంగ కార్యక్రమాలకు హాజరు కాకూడదని ప్రభాస్, సందీప్ వంగా నిర్ణయించుకున్నట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నిర్ణయం ప్రభాస్ అభిమానులను కొంత నిరాశపరిచినా సందీప్ వంగా ప్రభాస్‌ను ఏ విధంగా ప్రెజెంట్ చేయబోతున్నారో చూడాలనే ఉత్సాహం మాత్రం వారిలో ఎక్కువగా ఉంది. 'స్పిరిట్' చిత్రంలో త్రిప్తి దిమ్రి కథానాయికగా నటిస్తుండగా, వివేక్ ఒబెరాయ్, ప్రకాశ్ రాజ్, కాంచన ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. ఈ భారీ చిత్రం 2027లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది.

# స్పిరిట్‌లో హిందీనటి కాజోల్ ?



ప్రభాస్ హీరోగా, దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామా 'స్పిరిట్'. ఈ చిత్రం మెగాస్టార్ చిరంజీవి చేతుల మీదుగా ఇటీవల పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుపుకుటుండగా.. ఈ ప్రాజెక్ట్ గురించి ఇండస్ట్రీలో ఒక ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం జోరుగా వినిపిస్తోంది. ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో బాలీవుడ్ సీనియర్ స్టార్ హీరోయిన్ కాజోల్ దేవగణ్ కీలక పాత్ర పోషించనున్నట్లు తెలుస్తుంది. 'స్పిరిట్' చిత్రంలో మొదట హీరోయిన్ పాత్ర కోసం బాలీవుడ్ నటి కరీనా కపూర్ పేరు వినిపించినప్పటికీ, ఆమె ఆ రూమర్‌లను ఖండించారు. ఇప్పటికే ఈ చిత్రంలో హీరోయిన్‌గా త్రిప్తి దిమ్రి ఎంపికయ్యారు. తాజాగా అందిన సమాచారం ప్రకారం, 'స్పిరిట్'లో ఒక శక్తివంతమైన పాత్ర కోసం దర్శకుడు సందీప్ రెడ్డి వంగా బాలీవుడ్ నటి కాజోల్‌ను సంప్రదించినట్లు తెలుస్తోంది. కాజోల్‌కి కూడా స్క్రిప్ట్ బాగా నచ్చిందని ఆమె ఈ ప్రాజెక్ట్‌లో భాగమవడానికి పాజిటివ్‌గా స్పందించినట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఈ వార్త నిజమైతే, 'స్పిరిట్' కాజోల్‌కు మొదటి తెలుగు సినిమా కానుంది. ఆమె ఇంతకుముందు కొన్ని తమిళ చిత్రాలలో నటించినప్పటికీ, తెలుగులో ఇప్పటివరకు నటించలేదు. కాజోల్ లాంటి నటి 'స్పిరిట్' టీంలో చేరితే, ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్‌కు మరింత బలం, క్రేజ్ వస్తుందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## వారణాసి టైటిల్ సమస్య ఎదుర్కొంటోంది

ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్‌స్టార్ మహేశ్ బాబు కాంబినేషన్‌లో రానున్న క్రేజీ ప్రాజెక్ట్ 'వారణాసి' పై ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియుల్లో భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. 2027లో రాబోతున్న ఈ సినిమా కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే, ఈ సినిమా టైటిల్‌ను ప్రకటించినప్పటి నుంచి సోషల్ మీడియాలో పలు రకాల వార్తలు చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా 'వారణాసి' అనే టైటిల్‌ను తెలుగులో గతంలోనే వేరే నిర్మాణ సంస్థ రిజిస్టర్ చేసుకున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. తాజాగా ఈ టైటిల్ వివాదం పరిష్కారమైనట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. వేరే నిర్మాణ సంస్థ కేవలం తెలుగులో మాత్రమే ఈ టైటిల్‌ను రిజిస్టర్ చేసుకోవడంతో, చిత్ర

బృందం తెలుగు వెర్షన్ టైటిల్‌లో స్వల్ప మార్పు చేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ సినిమా పలు భాషల్లో విడుదల కానున్నందున, తెలుగులో మాత్రం 'రాజమౌళి వారణాసి' అనే పేరుతో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు తెలుస్తోంది. ఇతర అన్ని భాషల్లో మాత్రం 'వారణాసి' అనే ఒరిజినల్ టైటిల్‌నే కొనసాగించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. దీనిపై చిత్ర యూనిట్ త్వరలో అధికారిక ప్రకటన విడుదల చేసే అవకాశం ఉంది. ఖలేజా సినిమా టైంలో కూడా ఇలా టైటిల్ వివాదం ఎదుర్కోగా.. మేకర్స్ ఆలోచించి మహేశ్ ఖలేజా అనే పేరుతో విడుదల చేయగా.. వివాదం సద్దమణిగింది.






## దుమ్ము రేపుతున్న పేరుగల్ల పెద్దిరెడ్డి ఫోక్ సాంగ్

దుమ్మురేపుతున్న ..పేరుగల్ల పెద్దిరెడ్డి ఫోక్ సాంగ్ తెలంగాణ జానపద గాయని, నృత్యకారిణి నాగదుర్గ నుంచి తాజాగా విడుదలైన పాట 'పేరుగల్ల పెద్దిరెడ్డి' ప్రస్తుతం యూట్యూబ్‌లో మరియు సోషల్ మీడియాలో దుమ్మురేపుతోంది. తెలంగాణ ఫోక్ సాంగ్స్‌తో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నాగదుర్గ, ఈ కొత్త పాటతో మరోసారి ప్రేక్షకులను ఆకర్షిస్తున్నారు. పేరుగల్ల పెద్దిరెడ్డి అంటూ వచ్చిన ఈ పాట తండ్రి మీద ప్రేమతో కూతురు చెబుతున్న నేపథ్యంలో ఉంది. పల్లెటూరి వాతావరణాన్ని, జానపద లయను ప్రతిబింబిస్తూ ఈ పాట ఆకట్టుకుంటుంది. ఎప్పటిలాగే, నాగదుర్గ ఈ పాటలో తనదైన శైలిలో చేసిన ఎనర్జిటిక్ డ్యాన్స్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. శుక్రవారం విడుదలైన ఈ పాట కొద్ది గంటల్లోనే యూట్యూబ్‌లో మిలియన్ల వ్యూస్‌ను సాధిస్తూ ట్రెండింగ్‌లో నిలిచింది. పల్లె జానపద పాటల అభిమానుల మధ్య ఈ పాట క్రేజీ హిట్‌గా మారడంతో నాగదుర్గ ఖాతాలో మరో విజయవంతమైన జానపద పాట చేరింది. ఈ పాటకు బుల్లెట్ బండి లక్ష్మణ్ సాహిత్యం అందించగా.. మమత రమేష్ పాడింది. మదన్ కే సంగీతం అందించాడు.




## ఓటిటి వేదికగా శివ

ఒకప్పటి కల్ట్ క్లాసిక్ 'శివ' ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి మరోసారి సందడి చేసిన క్రమంలో.. ఇప్పుడీ చిత్రాన్ని ఓటీటీలోకి అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని నాగార్జున చెప్పారు. తాజాగా గోవా వేదికగా జరిగిన ఇఫి వేడుకలో ఆయన పాల్గొన్నారు. 'శివ' గురించి, ఏయన్నార్ చిత్రాల గురించి మాట్లాడారు. శివ' రీరిలీజ్ వెర్షన్ ఓటీటీలో విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి . ఇప్పటికే పలు సంస్థలతో చర్చలు జరిపాం. ఎంతో కష్టపడి దీన్ని 4కే వెర్షన్‌లోకి మార్చాం. అందరూ చూసి ఎంజాయ్ చేయాలనే తపనతోనే ఓటీటీలో విడుదల చేయాలని అనుకుంటున్నాం. ఇప్పుడు గొప్ప టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది. సినిమాలను 4కే లోకి ఎలా మార్చాలో అర్థమైంది. ఏఐ వచ్చిన తర్వాత ప్రతి పని సులభమైంది. అన్నపూర్ణ స్టూడియోస్‌లో మంచి సాంకేతికత అందుబాటులో ఉందని చెప్పారు.

ఏయన్నార్ అలనాటి అనేక అపూర్వ సినిమాలను 4కే వెర్షన్‌లోకి మార్చాలంటే నెగెటివ్స్ లేవని చెప్పారు. అధునాతన సాంకేతిక హంగులతో ఏయన్నార్ పాత చిత్రాలను మళ్లీ ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ఉన్నా.. రైట్స్, నెగెటివ్స్ లేకపోవడంతో సాధ్యం కావట్లేదని నాగార్జున తెలిపారు. తన 100వ చిత్రం నుంచి కూడా త్వరలోనే అప్‌డేట్స్ వస్తాయని తెలిపారు. అలాగే అఖిల్ తదుపరి చిత్రం 'లెనిన్' పనులు శరవేగంగా జరుగుతున్నాయని వెల్లడించారు.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.